Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. ★ ANDHRA PATRIKA, MADRAS, MONDAY, 15-6-42 ★ No. 76

315386

ప్రపంచజనులకు నాలుగువిధముల స్వాతంత్ర్యములు: సంయుక్త మిత్రమండలిరాజ్యముల యుద్ధాశయములు: రూజువాల్టు అధ్యక్షుని వివరణ

హిట్లరు నరకమా - లేక స్వతంత్ర జీవితమా?

జర్మను జపాను ప్రజలకు రూజువాల్టు ప్రశ్న

న్యూయార్కు, జూన్ 15:—

ఆదివారమునాడు మిత్రమండలి రాజ్యముల దివససందర్భమున రూజ్వాల్టు అధ్యక్షుడు ఈ క్రిందివిధంగా ఉపన్యసించెను:—

నేడు మనవజాకదివసము. ఈనాడు మన శత్రువులను ఓడించి మానవస్వాతంత్ర్యము నాధారముగా గొని నిజమైన శాంతి స్థాపించుటకు అంకితమైన మహామిత్రమండలియైన యునైటెడు దేశములు చేసిన ప్రకటననుకూడ మనం స్మరించి ఉత్సవముగా పాలించుచున్నాము ఈ నాడే మెక్సికో రిపబ్లికున్నూ, ఫిలిప్పయిన్సు లంకల కామన్వెల్తున్నూ మనతో చేరినవి. స్వాతంత్ర యోధబృందములో జేరిన ఈ ధీరులకు స్వాగత మిచ్చుచున్నాము.

నాలుగు స్వాతంత్ర్యములు

మానవులందరికిన్ని గాలి, వెలుగు, ఆహారము ఈప్పు ఎంతఅవసరమో నాలుగు స్వాతంత్ర్యములు అంత అవసరములై యున్నవి. మానవునికి ఈ స్వాతంత్ర్యములన్నీ లేకుండ చేసిన, అతడు చనిపోవును. అతనికి నాటి నన్నిటినీ పూర్తిగా, సమృద్ధిగా ఇచ్చిన అతడు శాశ్వతయుగంలోకివెళ్లి మహోన్నతదశకు చేరును.

ఈ స్వాతంత్ర్యములు అందరికి హక్కుభుక్తములై యున్నవి, ఏ జాతివారైనా సరే, ఏమతమువారైనాసరే, ఎక్కడ నివసించేవారైనా సరే, అందరికి సమానంగా ఈ నాలుగు స్వాతంత్ర్యములు హక్కుభుక్తములుగా నున్నవి.

ఇది వారికి జన్మతః సంక్రమించవలసిన హక్కు. కాని చిరకాలంగా వారికి ఆ హక్కు లేకుండ జేయబడినది. ఇప్పుడు ఎట్టకేలకు మానవునికి అతని జన్మస్వత్వము చేకూరునట్లు చూచుటకు యునైటెడు దేశముల వారమైన మనకు శక్తి, సామర్థ్యాలు, సంకల్పము, బలము ఉన్నవి.

మనకు మన శత్రువులకుగలభేదం

మనకున్నూ, నేడు మన మెదిరించే శత్రువులకున్నూ ముఖ్యభేదము ఇది. మానవుడు భగవంతుని బింబంగా స్వేచ్ఛతో సృష్టిచేయబడినాడనిన్నీ, అందరి మానవులకున్నూ స్వాతంత్ర్యాలున్నవనిన్నీ మనం నమ్ముతాము. మన శత్రువులు వాటిని నమ్మడంలేదు. ఆదుష్టత్వమును మనం ద్వేషిస్తున్నాము. మన మిత్రమండలి యొక్క పరిపూర్ణమైనమత్యమునకు మన స్వాతంత్ర్య విశ్వాసమే కారణము. అదే మనబలము. అదే మన విజయకారణము, విజయసూచన కూడ. ఎవరుకాని ఏ శక్తిగాని మన విశ్వాసాన్ని భగ్నమొనర్చజాలదని యునైటెడు దేశముల వారమైన మనకు తెలుసును మనమే గాక ఇంకా అనేకకోట్ల ప్రజలు బాధితులైనారు. చిప్పి చెప్పలేకున్న మనతో పాటు ఈ నమ్మకమే కలిగియున్నదని మనకు తెలుపను.

అక్సిసుప్రజలకు ప్రశ్న

హిటలుచేసే "నూతన వ్యవస్థ" అనే యంత్రీభూతమైన నరకమును ఎంచుకొంటారా, లేక ధనికులు వాక్స్వాతంత్ర్యము, మత స్వాతంత్ర్యము, దారిద్ర్య, భయవిముక్తిని కోరుకుంటారా అని కూడ మేము అడుగుతున్నాము, అక్సిసుదండులు దూకిదోచిన దేశములలో ఇంకా అజేయులై నిలచియున్నవీరులను, మీరులు జేతలకు లొంగిపోతారా, లేక వాక్, మతస్వాతంత్ర్యములన్, దారిద్ర్య భయవిముక్తిని కోరుకుంటారా, అని మేము అడుగుతున్నాము.

ఈ ప్రశ్నలకు జవాబు మనకు తెలుసును, వారికినీ తెలుసును. మానవుడు పరమాత్ముని ప్రతిబింబంగా స్వాతంత్ర్యానికి పుట్టినాడు. అట్టివాడు ఎల్లప్పుడు దుష్టనిఖడ్గానికి ఎల్లకాలం లొంగియుండడని మనకు తెలుసును. ఇప్పుడు యునైటెడు దేశములప్రజలు ఆఖడ్గమును దుష్టుని చేతినుండి లాగుకొనుచున్నారు. దానితోనే ఆనిరంకుశులను నాశనంచేస్తారు. దుష్ట నిరంకుశత్వములన్నీ నాశనమవుతాయి. మానవుడు పరంజ్యోతిని లక్ష్యంగా నుంచుకొని ముందుకు సాగిపోతాడు.

ప్రార్థన

యునైటెడు దేశములపరంగా ప్రత్యేకంగా ఈనాటికై వ్రాయబడిన ప్రార్థనను చదివి ముగిస్తాను.

పరమేశ్వరా, స్వతంత్ర ప్రజాపక్షమున నున్న భగవంతుడా! మేము నీ మహాహృదయ

(4 వ పేజీ చూడుము)

'స్టర్లింగు' బాంబరు విమానము

జర్మనీపై దాడులు సలుపుటకు బ్రిటిషువారు నాలుగు ఇంజనులు గల స్టర్లింగు బాంబరువిమానముల నుపయోగించుచున్నారు. ప్రపంచములో ఇంతటి పెద్దవిమానాలు లేవు. 8 టన్నుల తూకము గల బాంబులను ఇవి తీసికొని పోగలవు. గంటకు 300 మైళ్లు ప్రయాణ మొనర్చును. 3 ఫిరంగి లున్నవి. విమానము పొడుగు 87 అడుగులు. ఎత్తు 22 అడుగులు. రెక్కల పొడవు 99 అడుగులు.

ఆంగ్లో - రష్యను సంధి

(1)

యుద్ధానంతర ప్రపంచవ్యవస్థకు పునాది

సర్ స్టాఫర్డు క్రిప్సు ప్రకటన

లండన్, జూన్ 14:—

దక్షిణవేల్సునందలి మాగాటెన్ ఆమ్‌లో గనుల పనివారిసభలో నుపన్యసించుచు, సర్ స్టాఫర్డు క్రిప్సుగారిట్లు చెప్పిరి:—

మాలటావ్ గారి దేశము వచ్చుటవల్ల గొప్ప పని నెరవేరినది. మాస్కోలో నింతపని యైనందు నెరవేరియుండెడిదిగాదు. యుద్ధానంతరము, సోవియటు యూనియనుతో కలిసి మిత్రభావమున, సమాన ప్రతిపత్తిపై మనమెంతో హృదయపూర్వకముగా పనిచేయదలచుచున్నామో మాలటావు గారు గ్రహించునవకాశము

కలిగినది. మాలటావుగారు ప్రెసిడెంటు రూజువెల్టుగారితో మాట్లాడినందులకల సంధి యొక్క ప్రాముఖ్యము హెచ్చినది. ముందు చాల సంవత్సరముల వరకు బ్రిటెను, రష్యా దేశములు పూర్తిగా నొండొరులకు హాని యు చేసికొను చుండును. ఇరువు విషయమై ఎవ్వరికి నిసంశయము లుండజాలవు. ఈ రెండు దేశములవారు పరస్పరము సహకారము చేసుకొందురను దృఢ నిశ్చయమే యుద్ధానంతర మేర్పడగల ప్రపంచ భద్రతకు ప్రథమమూలాధారముగా నుండగలదు. విరోధాభావుండ పునర్నిర్మాణములో అపూర్వమైన మార్పు కలుగుటకు గూడ నదియే మూలాధారముగా నుండగలదు. సోవియటు యూనియనుకు యుద్ధసామగ్రి సప్లయి చేయుటకు మనము చేతనైనదంతయు చేతుము. పశ్చిమమున జర్మనీపై పోటు చేయుటకు సన్నాహములు గూడ చేయుచుండెదము. కాలము పరిపక్వమగువరకు పశ్చిమమున దండయాత్ర ప్రారంభింప వీలులేదు.

ప్రజల కర్తవ్యము

ప్రతి పురుషుడు, ప్రతి స్త్రీ తమ సమస్త ప్రత్యేక రాజకీయాశయములను వదలి యుద్ధ ప్రయత్నమునకు తోడ్పడవలసియున్నది.

ఆస్ట్రేలియాపై జపాను విమానదాడి

(*)

డార్వినుపై బాంబులు

నష్టము అతి స్వల్పము

లండన్, జూన్ 14:—

ఆస్ట్రేలియాలో నెచ్చటనో యున్న మిత్రమండలి సైనికాధికారులనుండి ఈక్రింది వార్త వచ్చినది:—

7 వారముల యనంతరము నిన్న (శనివారము) జపానీసు బాంబర్లు డార్వినుపై దాడిగావించెను. ఫిబ్రవరి 19 తేదీ తరువాత జరిగిన యీదాడిలోను యిన్నివిమానములు పాల్గొనియుండలేదు. శత్రువి మూడు సమూహముగా పట్టణము మీదికి వచ్చెను. గాని విమానవిధ్వంసక శతఘ్నికలను కాల్పవారంభించిన తరువాత కొన్ని విమానములు తిరిగి వెళ్లిపోయినట్లు కనబడెను. బాంబులు పడెను. కాని నష్టము బహుస్వల్పము. కొప్పరేలుడుబాంబులను 'డెయిజీకట్టరు' రకపు బాంబులను శత్రువులు వేసిరి.

ఒక శత్రువిమాన నాశము

ఆస్ట్రేలియాయందలి మిత్రమండలి సైనికాధికారులు ఆదివారమునాడిక్రింది ప్రకటనము గావించుచున్నారు:—

డార్వినుపై 27 కొప్ప శత్రుబాంబర్లు 12 నుండి 15 ఫైటర్ల సహాయముతోవచ్చి ఒక విమానాశ్రయముపై దాడిగావించెను. నష్టము చాలాస్వల్పము. మన విమానములు అడ్డగించి ఒక శత్రుఫైటరును కూల్చెను. మనవిమానమొకటి నష్టమయ్యెను.

రాబాలు: ఒక తేలికపాటుదాడిలో మిత్రమండలి విమానములు విమానాశ్రయముమీదను పరగులుదీయు ప్రదేశముమీదను మంటిగా బాంబులు వేసెను.

న్యూబ్రిటెండు, సింబర్‌ద్వీపము. మిత్రమండలివిమానములు శత్రుస్థావరములపై జయప్రదమగు దాడులు గావించెను.

మీరేల
సన్నముగాను
అందముగాను
ఉండగూడదు

అందము చర్మము పైభాగమునే గాక రక్తనాళములవరకు అంటియున్నది. అందమైన కండ్లు, ఆ ముఖలావణ్యము లోపలి ఆరోగ్యము వల్లనే కలుగును. లోపలిఆరోగ్యమునకు, మర్మము బైల్‌బీన్సు.

కాబట్టి మీకు లావణ్యయుతమైన మనోహరమగు సుందరరూపకము కావలెనని కోరుదెడల, పర్వకాలములయందు ఆరోగ్యముగా నుండవలెనని యిచ్ఛగించుదెడల, ప్రతిరాత్రియు రెండు బైల్‌బీన్సు పుచ్చుకొనవలెనను సూత్రమును అనుసరించుడు.

ప్రతిరోజు 1,000,000 బైల్‌బీన్సులకుపైగ అమ్మబడుచున్నవి. మందుల వర్తకులందరు బైల్‌బీన్సును సీసా రూ 1/- కు అమ్ముదురు. ఉచితమైన కాంపిల్సుకు వ్రాయుడు. పోస్టేజికి ఒకఅణాబిళ్లకూడ పంపుడు.

ఏజంట్లు:—
దాదా అండ్ కో., పి. టి. మదరాసు.

బైల్‌బీన్సు పనిచేయువిధము:—బైల్‌బీన్సు ప్రశస్తమైన దుంపపదార్థములనుండి తయారుచేయుటచే ప్రతిరాత్రియు సుఖముగా సేవించవచ్చును. అవి శరీరమును బలపర్చును, రక్తమును శుద్ధిపర్చును, ప్రతిదినమును సుఖవిరేచనమగునట్లు చేయును.

BILE BEANS

బైల్‌బీన్సు మీకుఆరోగ్యమును, సుఖమును, అందము నిచ్చును.

నాంచెంగు

జపాను సేనల ఆక్రమణ

రైలుమార్గమువె జపాను విమానదాడులు

చుంకింగు, జూన్ 14:—

కియాంగ్సీ పరగణాలలోని నాంచెంగు నగరములో జపాను సేనలు గత శుక్రవారం ప్రవేశించెను అని చైనాప్రభుత్వము అధికారికముగా ప్రకటించెను.

నగరవీధులలో పోరాటం

నాంచెంగు నగరవీధులలో తీవ్రపోరాటము జరిగెను. ఆ పోరాటములో హతులైనట్టియు, గాయపడినట్టియు జపానుసైనికులు 600 మందికంటె ఎక్కువమంది లెక్కతేలిరి చైనా సైనికులకంటె జపాను సైనికులు అత్యధికసంఖ్యాకులుగా నుండిరి. చైనాసేనలు నగరమును ఖాళీ చేసెను.

చికియాంగు-కియాంగ్సీ రైలుమార్గమువై జపాను విమానదాడులు

కియాంగ్సీమీదను క్వాంటంగు మీదను ఘూకేరుమీదను జపాను విమానములు తీవ్రమైనదాడి సల్పెను. చికియాంగు-కియాంగ్సీ రైలుమార్గమువీద నున్న హాంగుజావోమీద 15 జపాను విమానములు శనివారమునాడు రెండు తరంగములుగా వచ్చి బాంబు వేసెను.

జపాను దండయాత్రలు

క్వాంగుటంగుమీద జపానువారు దండయాత్ర సాగించుచున్నారు. సున్వాయి—హోక్సానుప్రాంతంలోను, సున్వాయి-పోయింగుప్రాంతంలోను దండయాత్రి సాగించిరి. కాని వెనుకకు తరిమివేయబడిరి

హెడ్రిక్ చావుకై ప్రతీకారము

బాస్టన్, జూను 15: —

దేశమునుండి ఇళ్లగొట్టబడిన జెకోస్లావకియా ప్రభుత్వ విదేశాంగమంత్రి బాన్ మానాక్ గారి వార్త పత్రికాప్రతినిధితో సంప్రదింపులో నాజీలు హెడ్రిక్ చావుకై ప్రతీకారముగా లిడిస్ అనే జెకోస్లావాకియా గ్రామవాసులందరిని రూపుమాపినపుడు ఒకవ్యక్తిమాత్రం తప్పించుకొన్నట్లు తనకు వార్తలు అందినవని చెప్పిరి. ఆగ్రామంలోగల సుమారు 1200 మందిలో దాదాపు 350 నుండి 400 వరకు జనులను నాజీలు చంపి అక్కడి స్త్రీలను నిర్బంధింపంలోను పిల్లలను కొన్నిసంస్థలలోను నుంచినపమయమున యీవ్యక్తి తప్పించుకొనెను. అతడింకా జెకోస్లావకియాలోనే ఎచ్చటనో నున్నాడనియు మానారిక్ గారు తెలిపిరి.

కాంగ్రెసు కార్యసంఘసభ

జులై మొదటివారంలో వార్ధాలో జరుగును

నేవాగ్రాం సంభాషణలగూర్చి రాష్ట్రపతి ప్రకటన

వార్ధా, జూను 14:—

మౌలానా అబుల్‌కలాం ఆజాదుగారు నేడిక్కడ విలేఖరులతో ఈలాగు చెప్పారు.—

"జులై నెల మొదటివారంలో వార్ధాలో భారతకాంగ్రెసు కార్యసంఘసభ జరుగుతుంది. భారతకాంగ్రెసుసంఘసభ ఇప్పుడు జరగదు, దీనిప్పుడు జరుపవలసిన అవసరము లేదనిరి.

మహాత్మునితో సంభాషణలు

గత 4 రోజులలోను మహాత్మా గాంధి, జవహర్‌లాలు నెహ్రూగారున్నూ, నేనున్నూ ఒకరి భావముల నొకరు మిక్కిలి పూర్తిగాను, స్పష్టముగాను తెలుసుకొనుటకే కలసి మాట్లాడుకున్నాము. త్వరలోనే మేము మళ్లీ కలసి మాట్లాడుతాము.

కరాచి ప్రయాణం

నాఆరోగ్యమిప్పుడు సరిగావుండడము లేదు గాని నేను కరాచీ వెళ్లకతప్పదు. నేనిక్కడి నుంచి కలకత్తా జేరతాను. అక్కడ కొద్ది రోజులుమాత్రమే వుండి తరువాత కరాచీ వెళతాను."

మౌలానా ఆజదు, నెహ్రూగార్ల కార్యక్రమము

మౌలానా ఆజదుగారు ఎల్లుండి 16 వ తేదీ మంగళవారమునాడు వుదయమున కలకత్తా చేరుతారు. కలకత్తాలో మూడు రోజులు మాత్రమే వుంటారు. తరువాత కరాచీ వెళుతారు. కరాచీలో పని ముగియగానే మళ్లీ కలకత్తా వెళతారు భారత కాంగ్రెసు కార్యసంఘసభ నిమిత్తం జులై నెల మొదటి వారములో మళ్లీ వార్ధా వస్తారు.

నెహ్రూగారు తేదీకి క్రితమునుంచి బయలుదేరి 16 వ తేదీ మంగళవారమునాడు వుదయమున బొంబాయి చేరుతారు.

శ్రీ ప్రకాశగారి రాక

భారత అసెంబ్లీ సభ్యుడు శ్రీ ప్రకాశ గారు కాశీనుంచి యీవారళ సాయంకాలము వార్ధా వచ్చారు

ప్రజల కుత్సాహము కలిగించినవి

నాగపూరు, జూను 18:—

"మహాత్మగాంధిగారు యిటీవల గావించిన ప్రకటనలు, దేశీయులలో నూతనోత్సాహమును, ఆశను విశ్వాసమును కలిగించినవి" అని నీవాశంద్రు దత్తమజుందారుగారు, ఇండియా లేబరుపార్టి కార్యదర్శి నుడివిరి. వీరిపుడే సేవాగ్రాంలో గాంధి, ఆజదు, నెహ్రూలను దర్శించి వచ్చిరి.

కోట్లకొలది భారతీయులు ఆదుర్దాతో గాంధిగారి నాయకత్వమునకు ఎదురుచూస్తున్నారు. సేనలో నాయకుని మాటకు సైనికులు తలవంచి పనిచేయునట్లు స్వాతంత్ర్య సేనానాయకుడగు మహాత్మగాంధి గారి మాట శిరసావహించి పనిచేయుటకు సిద్ధంగా నున్నారు. ఈ స్వాతంత్ర్య సేన ఎటువంటి విదేశీయుల దాడినయిన ఎదుర్కొని దేశాన్ని రక్షించి స్వాతంత్ర్యము చేకూర్చుటకు నిశ్చయించుకొన్నది. బ్రిటిషు సేనా నాయకు డెవ్వడు చేయలేని పని గాంధి మహాత్ముడు చేయగలడు. యుద్ధానంతరము నూతనవ్యవస్థాపనకు స్వతంత్ర భారతదేశతోడ్పడగల దని దత్తమజుందారుగారనిరి

సి. ఆర్. గాంధిని సందర్శించును

మదరాసు, జూన్ 15:—

సి. రాజగోపాలాచారిగారు మధురనుండి రాగానే తమ సంచారం ప్రచారం నిలిపివేసి గాంధిగారితో తమ ప్రచారమును గురించి వాదమును గురించి చర్చింతురని తెలియుచున్నది.

EDUCATIONAL

"1ST JULY 1942: FRESH Sessions: Radio Servicing, Wireless Telegraphy, Electrical Engineering, AMIEE - Govt. & London exams - prospective careers - Intensive training in theory & practical work. RADIO ELECTRIC INSTITUTE, Lamington Chambers, Bombay4."

HINDU COLLEGE,
MASULIPATAM.
Re-opens on 24th June, 1942
B. A.
Group I—Mathematics
Group V—Economics (Main)
History (Subsidiary)
INTERMEDIATE

Offers wide variety of optionals under Part III-Mathematics, Physics, Chemistry, Botany, Biology Accountancy, Banking, Economic Geography, Indian History, British History and Logic.

Experienced staff—Individual attention under our Tutorial system—Splendid facilities for games—Good results year after year—Numerous First classes and distinctions—Hostel accommodation available.

Admissions to Class I & III from June 21st onwards.
K. SIVARAMAKRISHNA RAO,
Principal.

ప్రకటనలు

నాచే రచింపబడిన బాబ్బిలియుద్ధ నాటకము ఉచితముగా లోకులు ప్రదర్శించుటకు లోగడ అనుమతి ప్రకటించియున్నాను. ఈ తారీఖు మొదలుకొని సదర ప్రదర్శనాధికారము హక్కును భీమవరం కాపురస్తులు ఆకుల వెంకటేశ్వరరావుగారికి ఇచ్చియున్నాను. ఈ తేది లగాయతు సదర వెంకటేశ్వరావుగారి అనుమతిలేనిదే యెవ్వరును ప్రదర్శింపకూడదు.

(సం.) శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి,
రాజమండ్రి, 11-6-42

నోటీసులు

బెజవాడ మ్యునిసిపాలిటీ కొత్తపేట ఆయుర్వేద ధర్మవైద్య శాలలో కాంపవుండరు ట్రయినింగ్ కోరువారు ది 20-6-42 తేదీలోపల మెకలు ఆఫీసరుకు దరఖాస్తులు పంపవలెను. 3-వ ఫారము ప్యాసు అయినవారుగా నుండవలెను. ట్రెయినింగు తరగతులు జూలై 15-వ తేదీ నుండి మొదలు పెట్టబడును.

(సం.) డి. బాలసుబ్రహ్మణ్యం,
కమీషనరు

బెంగాల్ నాగపూర్ రైల్వే కంపెనీ లిమిటెడ్.

(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటు కాబడినది)

ప్రయాణీకుల సామాను బండ్లలో వెంట తీసికొని పోవు సామాను.

ట్రెయిన్ సర్వీసులు తగ్గినందున, ప్రయాణీకులు తమతోపాటు బండ్లలోనికి విశేషముగా సామాను తీసికొనిపోవుచుండుటచేత తోడిప్రయాణీకులకు చాల యిబ్బంది కలుగుచున్నది.

ప్రయాణీకులు కూర్చొను బల్లల క్రింద సులభముగా యిముడునంత సామానుమాత్రమే వెంట తీసికొనిపోవుటకు అనుమతి యివ్వబడును.

1942 జూన్ 15 వ తేదీనుండి ఈ రూలు అమలులో పెట్టబడును.

ప్రయాణము చేయబోవువారు మీకు ప్రయాణం తప్పనిసరియైనచో దయచేసి దీనిని గమనింపుడు.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, పనాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

శాస్త్రీయమైన హోమియోపతీ మందులు, గ్రంథములు, మందులపెట్టెలు మొదలగునవి సరసమైన ధరలకు దొరుకును.
డాక్టరు లంకరామారావు,
కానూరగ్రహారము, కానూరుపోస్టు.

గంటల పంచాంగం

చిత్రభాను సం॥ నిజజ్యేష్ఠశు॥ తృతీయ 1942 సం॥ జూన్ 16 మంగళవారం

మం॥ తృ॥ పూర్తి పున రా॥ 9-24 వర్జ్యం ఉ॥ 8-12 మొ॥ 9-59 కు.

శు॥ తృతీయ జూన్ 17 బుధవారం

బు॥ తృ॥ ఉ॥ 6-41 పుష్య రా॥ 11-28 వర్జ్యం ఉ॥ 6-5 మొ॥ 7-49 కు.

ఆంధ్రపత్రిక

1942 సం॥ జూన్ 15 వ తేది సోమవారము

మానవ స్వాతంత్ర్యము

నిన్న మిత్రమండలి జాతీయ పతాకోత్సవము సందర్భమున ప్రసంగించుచు, రూజ్వెల్టు అధ్యక్షుడు సగిన స్వాతంత్ర్య సందేశము, చరిత్రాత్మకమై వెలయునను నిశ్చయము. అమెరికను ప్రజలు సహజముగ స్వాతంత్ర్యప్రియులు కాని సత్వము చే తమ జాతీయ జీవితమును కళంకితము గాకుండ కడిగివైచుటకు అమెరికను నాయకులిదివరకు తమ స్వజనముపై గూడ కత్తికట్టి పోరాడుటకు సంశయించలేదు. రూజ్వెల్టు అధ్యక్షు డిపుడు ప్రకటించిన చతుర్విధ స్వాతంత్ర్యములు మానవుని జన్మహక్కనియు, వానిని భంగపరచుట భగవంతుని యెడల మహాపరాధమనియు, అమెరికను నాయకులు గాఢముగ విశ్వసించి, వానిరక్షణకొరకే మహాసంగ్రామమున దిగియున్నచో, తొల్లింటి అమెరికను నాయకుల ఆదర్శాన్వయము అమెరికాజాతి నింకను విడనాడలేదని చెప్పవచ్చును.

కాని ఇట్టి సందర్భము యందు ధర్మప్రతిపాదనలతోబాటు, ఆత్మపరిశోధన గూడ అవసరము. అమెరికాతోబాటు ఈ మహాసంగ్రామమును సాగించుచున్న దేశములన్నియును గూడ, మొదటి నుండియు, మానవస్వాతంత్ర్యమునందిట్టి విశ్వాసముతో వ్యవహరించి యున్నయెడల, ప్రపంచపుష్టితి నేడింకొకవిధముగ నుండెడిది. అట్టి దేశములు, ఇపుడైనను ఆత్మపరిశోధన మొనర్చుకొని, మానవస్వాతంత్ర్యముయొక్క పవిత్రతను గుర్తించిన యెడల, మిత్రమండలి స్థితి నైతికముగను, ఇతరవిధములగను గూడ ఇంతకంటె చాల బలవత్తరమగును. ఉదాహరణకు, మిత్రమండలి ముప్పదిరాష్ట్రములలో నొకటియగు భారతదేశమును దీసుకొనుడు. 40 కోట్ల జనాభాగల భారతదేశమున కింకను స్వాతంత్ర్యము నిరాకరింపబడుచుండుట, మిత్రమండలియొక్క మానవ "స్వాతంత్ర్యరక్షణా"సక్తియందు విశ్వాసమును పెంపొందింపజాలదు. భారతదేశమునకు స్వాతంత్ర్యమొసగుటకు శత్రువులతో యుద్ధము జేయనక్కరలేదు. అంతిమ విజయముకొరకు వేచియుండనక్కరలేదు. మిత్రమండలియందు ప్రధాన భాగస్వామి యగు బ్రిటిషు ప్రభుత్వము భారతదేశముపై ఆధిపత్యమును వదలుకొనుటకు సంకల్పించుకొనిన జాలును. బ్రిటిషుప్రభుత్వము సంపట్టిమార్పు గన్పించనంతవరకు భారత ప్రజాబాహుళ్యమునకును, ఇతరులకును, ఈ "మానవస్వాతంత్ర్య రక్షణ" ప్రకటనల యందు విశ్వాసము గల్గుట దుస్సాధ్యము.

ఒక్క భారతదేశము విషయమే కాదు. బర్మా, మలయా, డచ్చియిండియా దీవులు మొదలగు ఆసియా ఖండ దేశములు చాల భాగము, ఇంతవరకును పాశ్చాత్య ప్రభుత్వముల పారతంత్ర్యమునందు బడి మ్రగ్గుచున్నవి. వానిలో బ్రిటిషు హోలండు ప్రభుత్వములు, మిత్రమండలియందే చేరి యున్నవి. ఇపుడు ఈ ప్రభుత్వముల అధికారులు, సంగ్రామానంతరము మరల నీ ఆసియా దేశముల స్వాధీనపరచుకొని తమ ఆధిపత్యమును నెలకొల్పుకొనదలచినటుల ప్రకటనల గావించుచుండిరి. ఆసియా జాతులపై ఆధిపత్యమును చలాయించు వాంఛ నీప్రభుత్వము లింకను వదలిపెట్టినటుల గన్పింపదు. రూజ్వెల్టు అధ్యక్షుడు ప్రతిపాదించిన మానవస్వాతంత్ర్యము సురక్షితము గాజాలదు.

వ్యాఖ్యలు-విమర్శలు

మదరాసు మళ్లీ మామూలు స్థితికి వచ్చేస్తున్నది.

వీధులు చిక్కబడ్డాయి. బస్సులు పచ్చడ్డాయి. ట్రాములు కిటకిటలాడుతున్నాయి. బజ్జీలు కళకళ లాడసాగాయి.

యుద్ధభయం రద్దుకానప్పటికీ ప్రజలీసాహసించి వూళ్లోనే వుండిపోదలచుకున్నట్లు తోస్తుంది.

ఆపదల నెదుర్కొటానికి సిద్ధపడి నగరంలో వుండదలచినవారికి ప్రభుత్వంవారన్ని విధాలా తోడ్పడవలసిన అవసరం కన్పిస్తుంది.

విమానదాడులలో బాంబులవల్ల ప్రాణనష్టం అధికంగా వుండదనీ, మహా ఐతే లక్షకొకమంది చొప్పున మరణించడం కలుగకుండునీ మదరాసుప్రభుత్వ సలహాదారుల్లో ఒకరగు స్ట్రాతీగారు నిన్నటిసభలో మాట్లాడారు.

* * *

జర్మను విమానదాడులు జరిగినప్పుడు స్ట్రాతీగారు లండన్‌నగరంలో వుండివచ్చినారు. వీరి అనుభవాన్ని కాదనలేము గాని, ఇతరదేశాల అనుభవం చూసినట్టయితే విమానదాడులవల్ల ఇంతకంటె ఎక్కువనష్టం కలగదని నిర్ణయించి చెప్పటానికి వీలులేదు.

ఏమైనప్పటికీ, బాంబులవల్ల నష్టపడినటుంటాలను పోషించేభారం ప్రభుత్వంవారు వహిస్తారని స్ట్రాతీగారు చెప్పినమాటవల్ల ప్రజలు చాలా ధైర్యం అవలంబించవచ్చు.

ఒకరిద్దరు సలహాదారులు ఉపన్యాసధోరణిలో ఇలాంటి వాగ్దానాలు చెయ్యటానికి బదులు ఈ విషయమై ప్రభుత్వంవారే సాధికారంగా తమ విధానాన్ని ప్రకటిస్తే బాగుండదా?

* * *

'రాజాజీకి నాకూ వుండేభేదాలనుగురించి నా అభిప్రాయం మారలేదు. ఈ సందర్భంలో నేనన్నమాట వొక్కటైనా వుపసంహరించుకో నక్కరలేదు. సందర్భం లేకుండా నామాటలకు రాజాజీ కల్పించిన అర్థాలన్నీ అపార్థాలనే ఇప్పటికీ నా నమ్మకం. ఐనా, ఇహనించీ ఆయనతో నేను బహిరంగవాగ్వాదానికి దిగదలుచుకోలేదు అది నా తత్వానికి గిట్టదు.' అని గాంధిమహాత్ముడు నిన్న స్పష్టంగా హరిజన్‌లో వ్రాశాడు. ప్రతిమాటకూ అపార్థాలు కల్పించడమే పనిగా పెట్టుకొన్నప్పుడు పెద్దమనుష్యులకు ఇటువంటిభావం కలగడంలో ఆశ్చర్యమేమంటుంది? ఇహ మాట్లాడితే ప్రయోజనం వుండదని గ్రహించి గాంధిజీ 'మానేన కలహో నాస్తి' అనే పద్ధతిని అవలంబించాడు 'శాత్రవుద్యమం నెత్తినెత్తుకున్నాడు కాబట్టి మాట్లాడవలసిన అవసరం గూడత్తూ రాజగోపాలాచారిదే' అని గాంధిగారొక మాటలో అనవలసిందంతా అనేశారు. 'మనిషికోమాట' అన్నారు. చాలదూ?

* * *

ఇండియానుటి పరాధీనదేశంలో ప్రజాసేవకోసం ఏర్పడ్డ సంస్థలు చిరకాలం నిలిచి పనిచేయగలగడం ఎంతో గొప్పవిషయం. కీర్తిశేషుడగు గోపాలకృష్ణ గోఖలే గారిచే 1905 లో స్థాపించబడిన సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీ యిప్పటికి 37 సం॥లు గా వివిధశాఖల్లోనూ ప్రజాసేవచేసి దిన దినాభివృద్ధి కాంచుతూ వుండటం ప్రశంసింపదగిన విషయం. ఈ సంస్థ యొక్క నిర్వహణ బాధ్యతను మూలుపై నిడుకొన్నవారందరూ నిస్స్వార్థపరులై దేశశ్రేయస్సునే, ప్రజాక్షేమాన్నే ప్రధానంగా పరిగణించడమే ఈ సంస్థ అభివృద్ధికి హేతువని చెప్పవచ్చు. 1941-42 సం॥ పు నివేదికనుబట్టి చూచినచో ఈసంస్థ దేశానికి ఎన్నివిధాలుగా తోడ్పడాలియున్నదో విశదమౌతూంది. చిరకాలమీసంస్థ జీవించి, 'భారత సేవాసంఘం' అను పేరును ఇట్లే సార్థకం చేసుకొనుగాక అని ఆశిస్తున్నాము.

* * *

పోలీసువారి చర్యలు ఒక్కొకప్పుడు అవాఞ్ఛనీయ గోచరంగా వుంటూవుంటవి వారి ఆలోచనల లోతుపాతులు ఇతరులందవు. వారి చర్యలకు హేతువాదంతో పనిలేదు. అలహాబాదుపోలీసువారీమధ్యన హఠాత్తుగ అఖిలభారత కాంగ్రెసుసంఘ కార్యాలయాన్ని శోధించి కొన్ని కాగితాలను, ఆఫీసు టైపురైటరునూ, సైక్లోస్టయిలు యంత్రాన్ని చుంకబెట్టుకొని చక్కా వెళ్లారు.

* * *

పోలీసువారు స్వాధీనపరచుకొని వెళ్లిన కాగితాల్లో ఆచార్య కృపాలినిగారిచేరాయబడిన విదేశీపదాలు అనే వ్యాసాన్నిమాత్రతీసి ఆఫీసు కార్యదర్శికి అందజేశారట. టైపురైటరు, సైక్లోస్టయిలు యంత్రాలను మాత్రం ఇంతవరకూ తిరిగి యివ్వలేదు. రహస్యమేలేని కాంగ్రెసు సంస్థలపైన హఠాత్తుగా ఇట్టి దాడులు చేయవలసిన అవసరమే మొదలు లేదు. ఒకవేళ శోధన చేసినా టైపురైటర్లు, సైక్లోస్టయిలు యంత్రాలమీదనా తమ ప్రతాపం చూపించవలసింది? ఈ యంత్రాలులేకుండా జేస్తే కాంగ్రెసు తన కార్యాలను యెలా నిర్వహించగలుగుతుందో చూస్తామనా అధికారుల వుద్దేశం? పనకటిలో మతిమంతురాలు ఘడిగుడ్డ అడ్డంవుందిగదా దొంగ ఎట్లా వస్తాడో చూతాం? అన్నదిట.

* * *

సృష్టిలో పనికిరాని వస్తువంటూ లేదు వడ్లగింజలోని బియ్యపుగింజ ఎంత వుపయోగిస్తుందో పొట్టుకూడా దానికి తగ్గట్టు అది వుపయోగిస్తుంది. పొట్టుతీసేస్తే బియ్యపుగింజలు మొలకటం అంటూవుండగదా అలాగే మనుష్యుల్లో పనికిరానివారంటూ లేరు.

* * *

బ్రిటనులో ముగవారికి, చెవిటివారికి గిరాకి హెచ్చిపోయింది. యుద్ధానికి అవసరమైన బాంబుగుండ్లు మొదలైనవాటిని తయారుచేసే ఫ్యాక్టరీలలో శ్రవణేంద్రియాలు చక్కగా వున్నవారికంటె చెవిటివారే ఎక్కువ వుపయోగపడుతున్నారట. వారి అంగవైకల్యమే ఆపనికి వారికి ఎక్కువ వుపయోగిస్తున్నది. ఆయుధనిర్మాణ కర్మాగారాల్లో కలిసే అమానుషమైన ధ్వనులు వారి శ్రవణేంద్రియాలకు సోకవు. అంగుచేతనూ మూలమనుష్యులకంటె పిరికి ఎక్కువ అక్కరకు వస్తున్నారు. ఇట్టి బధిరులు దాదాపు 40,000 లమంది ఫ్యాక్టరీలో వున్నారు. పైపెచ్చు ముగవారికీ, చెవిటివారికీ కంటిచూపు చాలా నిశితంగా వుంటుందట. అందుచేతకూడ వీరి ప్రయోజనం అధికమైంది.

ఖాన్‌సాహెబుగారి రాజీనామా

(*)

సరిహద్దు కాంగ్రెసు సంఘము అంగీకరింప కుండుట

పెషావరు, జూన్ 14:—

నేడిక్కడ సరిహద్దురాష్ట్రము రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘసభ జరిగింది. డా॥ ఖానుసాహెబుగారు పంపిన రాజీనామా వుత్తరమునుగురించి నాలుగుగంటలసేపు చర్చ జరిగింది. సభలో యీరీతిగా వకతీర్మానము చెయ్యబడెను. "డాక్టరు ఖానుసాహెబుగారి నాయకత్వమునం దీసంఘ మువారికి సంపూర్ణమైన విశ్వాసము వున్నది. వారి రాజీనామా వుత్తరము నీసభవారామోదించుటకు వీల్లేదు. డాక్టరుగారి వ్యక్తికి కుటుంబ మనస సంబంధించిన విషయములతో యీ సభవారికేమీ సంబంధములేదు. ప్రతికూలురు చేస్తూవున్న ప్రచారమువల్ల డాక్టరుగారు ప్రజాసేవను చేయడం మానగూడదు." ఈ తీర్మానమునకు యిద్దరు సవరణల నుపపాదించారు. ఆ రెండు సవరణలు కూడా తిరస్కరించబడెను; అసలు తీర్మానమునకు 14 మంది అనుకూలముగాను 7 మంది ప్రతికూలముగాను వోటుచేశారు. సభ యింకా జరుగుతూవుంది.

ధాన్యం ఎగుమతి కంట్రోలు

మదరాసు, జూను 15:—

వరిధాన్యం; బియ్యం మున్నగు తినుబండి ధాన్యముల ధరలు పెరిగిపోతున్నందున ప్రభుత్వం వారు యీ రాష్ట్రం నుండి యితర రాష్ట్రాలకు దేశాలకు పోవుసరకు, ఎగుమతులకు కంట్రోలు నియమములను అమలు జరపు స్కీమును గూర్చి ఆలోచిస్తున్నారు.

ఫిన్లాండుకు విశేషముగా జర్మనుసేనలు

రష్యా ఉత్తరరంగములో పోరు తీవ్రమగునా?

ఖార్కోవురంగంలో రష్యనుల తిరుగుదాడులు

సెబాస్టపూలు నౌకాశ్రయముపై జర్మనుదాడులు

స్టాకుహోం, జూన్ 14:—

జర్మనుల స్వాధీనమందున్న బాల్టిక్‌దేశముల రేవులనుండి నావలపై ఫిన్లాండుకు జర్మనుసేనలు యుద్ధసామగ్రి అహోరాత్రములు ప్రయాణము చేయుచున్నట్లు స్వీడెన్ పత్రికయొక్క విలేఖరి వ్రాసెను. ఫిన్లాండులో ఈ విధముగా కేంద్రీకరింపబడుచున్న ఈ సేనలు రష్యా ఉత్తరరంగంలో గొప్ప యుద్ధము ప్రారంభింపవచ్చును.

ఖార్కోవురంగం:

బర్లిను, జూన్ 14:—

ఖార్కోవురంగములో అడవుల మరుగున నుండి వచ్చి గొప్ప రష్యను టాంకు దళములు కాల్బలదళములు తిరుగుదాడులు సలుపుచున్నవని జర్మనురేడియో ఆదివారం రాత్రి తెలిపెను.

ఉత్తరరంగము

స్టాకుహోం, జూన్ 14:—

అవకరమువచ్చినచో నార్వేకు పంపుటకై హిట్లరు జర్మనుసేనలను బాల్టిక్ దేశములు రేవులందుంచెను. ఇప్పుడు ఫిన్లాండుకు పంపుచున్నది ఈసేనలనే.

"ఉత్తరరంగములో మూర్మాన్స్కు రేవుపైన జర్మను విమానములు దాడిసలుపుటకు ఐదుమార్లు పెద్దప్రయత్నము చేసెనుగాని రష్యనువిమానము లడ్డపడుటవల్ల కొలది జర్మను విమానములుమాత్రమే మూర్మాన్స్కును చేరగలిగెను. ఇచ్చట విమాన పోరాటఫలితముగాను విమానవిధ్వంసక ఫిరంగుల ప్రయోగమువల్లను 8 జర్మనువిమానములు కూలినవి జర్మనువైమానికులు వేయగలిగిన కొలదిబాంబులవల్ల పౌరజనమునకు దెబ్బలుతగిలెనేగాని రష్యను సైనికస్థావరములకు ఏవిధమగు అపాయమును కలుగలేదు." అని రష్యను ప్రకటనలో గలదు.

విచీ, జూను 14:—

ఫిన్లాండులో సైనికప్రాముఖ్యము గల కొలదిప్రదేశములలోతప్ప మిగతచోట్ల రాత్రిపూట దీపము లార్పివేయ నవసరములేదని ఉత్తరువుచేయబడినది.

ఖార్కోవురంగము

స్కుబిషేవు, జూన్ 15:—

ఖార్కోవురంగములో ఇటీవల అణగియుండిన యుద్ధము 5 రోజులనుండి మరల ప్రజ్వరిల్లి ఇప్పుడు తీవ్రదశకు వచ్చినది. జర్మను విజృంభణమును ఎదిర్చి నిలువగలను అను ధైర్యము రష్యనులకు సంపూర్ణముగా కలదు. ఇదివరకువలె ఇప్పుడు జర్మనులు రోజుకు ఇరవై, ఇరవై అయిదు మైళ్లే చొప్పున పురోగమనము సాగింపజాలరు. జర్మనులు మరల పెద్ద టాంకులమొత్తములను ఇచ్చట యుద్ధభూమిలో ప్రవేశపెట్టుచున్నారు. ఈ టాంకులవెనుక సైనికులను కొనిపోవు మోటారు శకట పరంపరలు పోవుచున్నవి. టాంకులను భేదించి లోపలికి చొచ్చుకొనిపోవు తుపాకిగుండ్లు రష్యనుకాల్బలములకును ఆశ్వికదళములకును విశేషముగా కలవు. వాటి సహాయముతో ఎంతటి శత్రు టాంకుదళముల సైనను పరాభవించి వెడలగొట్ట గలుగుచున్నవి. ఇటువంటి తుపాకులను ప్రయోగించుటలో రష్యను సైనికులకసేకులకు ప్రత్యేకమగు శిక్షణ యిచ్చిరి. ఆ శిక్షణ యిప్పుడు బాగా అక్కరకు వచ్చుచున్నది. ఏ యుద్ధ పరికర సహాయమున జర్మనుల సంగ్రామరంగమునందు ప్రతిచోట తప్పకుండగ విజయము పొందుచుండిరో ఆ టాంకుశకటము రష్యాలో నిష్ప్రయోజనమగుచున్నది.

జర్మను అధికారుల వెచ్చరిక

జర్మనుల వేసవిలో రష్యాలో సాగింపదలచిన గొప్ప యుద్ధము, ఈ ఖార్కోవు యుద్ధమే అని ప్రజలు భావింపరాదని జర్మను అధికారులు హెచ్చరించిరి.

రష్యను ప్రకటన

జూను 14 వ తేది ఖార్కోవు రంగంలో శత్రు కాల్బలములతోను టాంకుదళములతోను పోరాటము జరిగినట్లు రష్యను ప్రకటన తెలుపుచున్నది.

దానెట్టునదిని శత్రువు దాటెనా?

లండను, జూన్ 14:—

ఖార్కోవు రంగంలో శత్రువు డానెట్టు నది దాటినట్లు వచ్చినవార్త లండనులోని బ్రిటిషు ప్రభుత్వాధికారులవల్ల ఇంకను ధ్రువపడలేదు.

సెబాస్టపూలురంగం

మాస్కో, జూన్ 15:—

సెబాస్టపూలు రంగమున భయంకరముగాపోరి శత్రుదాడులను మరలించినట్లు రష్యను ప్రకటనలో నున్నది.

సెబాస్టపూలు నౌకాశ్రయముపై జర్మనులు దాడివెడలుచున్నారని లండనులోని బ్రిటిషు ప్రభుత్వాధికారులు తెలిపిరి కాని ఈదాడులు ఏక్కువ ఫలవంతము కాలేదని చెప్పిరి.

రుమేనియనుసేనల అవజయము

మాస్కో, జూను 15:—

సెబాస్టపూలురంగములో ఒకచోట 18 రుమేనియను డివిజనుకు చెందిన రెండుపటాలములు నడుమువరకు దుస్తులు ఊడతీసికొని చెవులు బ్రద్దలగునట్లు భయంకరముగా కేకలు వేయుచు రష్యనుసేనపై విజృంభించెనరు మేనియను సేన దాడివెడలక పూర్వము, జర్మను విమానములు రష్యను సైనికులపై బెయ్యిబాంబులు కురిపించెను. కాని రష్యను నౌకాదళ సైనికులు బాంబులధాటికి ధైర్యమువీడక సుస్థిరముగానుండి పైకిబచ్చుచున్న రుమేనియనులతో తీవ్రముగాపలడి నిరంతరముగా ఫిరంగిగుండ్లు ప్రయోగించి చివరకు విజయము సాధింపగలిగినట్లు రష్యనుప్రభుత్వ వార్తాసంఘము తెలుపుచున్నది.

రష్యనుల పట్టుదల

లండను, జూను 14:—

సెబాస్టపూలును రక్షించుటకు రష్యను తెంత దృఢనిశ్చయముతో నున్నారో, రష్యా రేడియో తెలిపిన ఈక్రింది మాటలవల్ల విశదము కాగలదు:—

"ఈ రేవుపట్టణమును రక్షించుచున్న రష్యను సైనికులు ఒక్క అడుగైనను వెనకకు వేయగూడదని సేనాని ఉత్తరువుచేసెను.

ఈ పట్టణముయొక్క వెలుపలి రక్షణలను భేదించుటకు మూడురోజులనుండి జర్మనులు ప్రయాసపడుచున్నారు. ఈప్రయత్నములో వారి సైనికులు కొన్నివేలమంది మరణించిరి. 160 విమానములను కొన్నిడజనుల టాంకులను వారివి నాశనమయ్యెను.

కాలినిను రంగం

కాలినినురంగములో ఒకచోట శత్రువులు గొప్ప సన్నాహము చేసికొని 4 మార్లు దాడి గావించిరి గాని రష్యనులు, జర్మనులను చాలాదగ్గరకు రానిచ్చి ఫిరంగిగుండ్లు తుపాకిగుండ్లు జోరున కురిపించుటవల్ల నిలువ లేక జర్మనులు వెనకకు తగ్గి బయలుదేరినచోటును చేరుకొనిరి.

యుద్ధం ముగిసేవరకు సాంఘిక సమరసభావము

(**)

పంజాబులో మంత్రివర్గము వారి క్రొత్తసూత్రము

అన్నిపార్టీల ఆమోదము

లాహోరు, జూను 14:—

నేడు సాయంకాలము లాహోరులో పంజాబు శాసనసభల మంత్రివర్గపక్షమువారిసభ జరిగింది. 80 మంది సభ్యులు వచ్చారు. మంత్రులలో మనోహరలాలుగారొక్కరుగతప్ప తక్కినవారందరూ వచ్చారు. ప్రధానమంత్రి సర్ సికందరు హయాతు ఖానుగారు కూడా సభకు వచ్చారు. యుద్ధము ముగిసేవరకు ఇండియాలో హిందువులకు ముస్లిములకు తాత్కాలికమైన ఒడంబడిక జరగుటకు ఒక ఫార్ములా తయారుచేయబడెను. దానిని గురించి సర్ సికందరుగారు సభలో ఒక గంటసేపు మాట్లాడారు. ఈ ఫార్ములా సభలో ఆమోదించబడెను. దీనిని హిందువులూ ముస్లిములు కూడా ఆమోదించుటకు గట్టిప్రయత్నమును చేయుటకు సభవారు సర్ సికందరుగారికి అధికారము నిచ్చారు.

యూనియనిస్టు పార్టీనాయకుల ప్రకటన

పంజాబు యూనియనిస్టుపార్టీ అని పిలవబడుతూవున్న మంత్రివర్గపక్షము నాయకులలో 12 మంది ఈ ఫార్ములాను ఆమోదిస్తూ నేడు ఉదయమున ఈలాగు ఒక ప్రకటన చేశారు.

"పంజాబు రాష్ట్రములో అన్నిపార్టీలకు ఐకమత్యము కలుగుటకున్నూ రాష్ట్రములో సక్రమమైన అభివృద్ధి కలుగుటకున్నూ అన్నివిధములా తగిన వక ఫార్ములాను సర్ సికందరుగారిప్పుడు సిద్ధపరిచారు. దీనివివరములను సర్ సికందరుగారు నిన్నమా పార్టీసభలో చెప్పారు. మా పార్టీవారందరూ కూడా దీనిని ఆమోదించారు. దీనివల్ల మతసాంఘిక సామరస్యము తప్పకుండా కలుగుతుంది. దీనివల్ల యేమతమువారికీ కూడా అన్యాయము జరగదు. ఇది సముద్దేశముతోనే సిద్ధపరచబడెను గనుక, పంజాబులో అన్నిమతాలవారున్నూ అన్నిపార్టీలవారున్నూ కూడా దీని నామోదించవలెనని మేము కోరుతున్నాము.

సిక్కుపార్టీ నాయకుల ప్రకటన

పంజాబు అసెంబ్లీలో సభ్యులుగావున్న ఎనిమిదిమంది సిక్కునాయకులుకూడా యీ ఫార్ములాను ఆమోదిస్తూ యీలాగు వక ప్రకటన చేశారు.

"పంజాబు అసెంబ్లీసభ్యుడు సర్దారు బలదేవ సింగుగారితోను సింగుగారి పక్షముతోను తాను జరుపుతూవున్న రాయబారములు వివరములను ప్రధానమంత్రి సర్ సికందరుగారు మాకు తెలియజేశారు. ఈ ప్రయత్నము మాకు చాలా సంతృప్తికరంగా వుంది. అన్నిపార్టీలవారు దీని నామోదిస్తే ఈరాష్ట్రంలో మతసాంఘిక సామరస్యం కలుగుతుంది. రాష్ట్రంలో శాంతిక్రమముల రక్షణ పరిగా జరుగుతుంది. ఈ ఫార్ములా ఆమోదించబడినవెంటనే సిక్కులు కిప్పుడు కలిగిన ఇబ్బందులను తొలగించుటలో తాను చాలా శ్రద్ధగా పనిచేస్తానని ప్రధానమంత్రి మాకు వాగ్దానంచేశాడు. మే మిందుకు చాలా సంతోషిస్తున్నాము.

వాషింగ్టను, జూన్ 15:—

మిత్రమండలి పతాకవందనోత్సవ సందర్భమున ఇచ్చట 26 దేశముల ప్రతినిధులు హాజరైరి. మెక్సికో ఫిలిప్పైన్సు మిత్రమండలి దేశములలో చేరుచు ఒడంబడికలో సంతకములు పెట్టెను.

మద్రాసు చేనేత పరిశ్రమ రాష్ట్రీయ సహకార సంఘము

హెడ్డాఫీసు:—1/17, పాంటురోడ్డు.

చేనేత బట్టల మృదుత్వము, వివిధ రకములు, చౌక ధరలు మీకు ఆశ్చర్యము, సంతోషము కలుగచేయక మానవు. మద్రాసు చేనేత పరిశ్రమ రాష్ట్రీయ సహకార సంఘము యొక్క యీ క్రింది డిపోలకు మీరు ఎందుకు వచ్చి చూడకూడదు?

1. సహకార కేంద్ర విక్రయశాల, 2/88, పైక్రాఫ్ట్సురోడ్డు, ట్రిప్లికేను, మద్రాసు.
2. బిన్నీ అండ్ కంపెనీ ప్రదర్శనశాల, రత్తక్‌బజారు, మద్రాసు.
3. సహకార విక్రయశాల, 440, చెంగుపూరు రోడ్డు, బళ్లారి.
4. సహకార విక్రయశాల, 47, 48 బజారువీధి, బెజవాడ.
5. సహకార విక్రయశాల, 319, మెయిన్‌రోడ్డు, రాజమహేంద్రవరము.
6. సహకార విక్రయశాల, 13, తెరడి కడియవీధి, రాఘవోర్టు గేటువద్ద, తెప్పకుళం పోస్టు, తిరుచునాపల్లి.
7. సహకార విక్రయశాల, కాలికట్టు.
8. సహకార విక్రయశాల, 98, పాడుగుబజారు, బెల్లారు.
9. సహకార విక్రయశాల, 347, బజారువీధి, సేలం.
10. సహకార విక్రయశాల, ట్రంక్‌రోడ్డు, నెల్లూరు.
11. సహకార విక్రయశాల, 15—31, పెద్దబజారురోడ్డు, కోయంబత్తూరు.
12. సహకార విక్రయశాల, 11—471, మెయిన్‌రోడ్డు, తెనాలి.
13. సహకార విక్రయశాల, 1, నవాబ్‌ఖాన వీధి, మధుర.

అనంతపురంజిల్లాలో వర్షములు

పంటచెరువులు నిండుట

అనంతపురము, జూన్ 11:— రాకరాక మొన్న మంగళవారంరాత్రి మంచి వాన వచ్చినది. సుమారు జాలరుపరుగులు కురిసినది. వర్షపునీరు బజార్లుదాటి కాలువలై హోరుచుండగా ఒక మహమ్మదీయుడు వీటికాలువను దాటుప్రయత్నములో కాలు జారి అందులో పడెనట. ప్రవాహ వేగమువల్ల ఆమె సుమారు అయిదారు ఫర్లాంగులు కొట్టుకొనిపోయి మరణించినది.

ఈ వర్షము జిల్లాఅంతటా కురిసినట్లు తెలియుచున్నది. అనంతపురము మొదలగు చెరువులకు సమృద్ధిగా నీరువచ్చినది. మెట్టపైర్లకుసూడా ఈ వర్షము చాలఆనుకూలించగలదు. (స్వ. వి)

ధర్మవరం

జూన్ 11:—ఒక వారమునుండి యీ తాలూకాయందు తొలకరివానలు పడుచున్నవి. 7-6-42 రాత్రియు, 9-6-42 రాత్రియు నిచ్చట 4 దుక్కులకు తడుక్కునకాని వర్షములు కురిసినవి. ఈ వానలకు తాలూకాలోని యన్ని చెఱువులకు 2 నెలలకు తక్కువకాని నీరు వచ్చినది. గోట్లూరు, రావులచెఱువు, అప్పరాశ్వెఱువు, గ్రామముల చెఱువులు నిండిపోయినవి. ఈ లోపీ రీతిగ తొలకరివానలు సమృద్ధిగ పడియుండలేదు. సకాలమున నీ వానలు పడుటచే చేలమైర్లు (పూర్వసస్యములు) పెట్టబడుచున్నవి. (స్వ. వి.)

వెనుకొండ

వెనుకొండ, జూన్ 12:— ఈనెల 7 వ తేదీనుండి వర్షము వచ్చుచున్నది. 9 వ తేదీ 3¼ పదునుల వర్షమువచ్చినందున యీయూరి చెఱువుకు సుమారుసంవత్సరమునకు కావలసిన నీరు వచ్చినది. కావున యిచట యీ సంవత్సరమువరకూ త్రాగడు నీటికి యిబ్బందియుండదు. ఇప్పటివరకు 6¼ అం. వర్షము వచ్చినది. ఈ తాలూకాలోని, మూత్యాలచెఱువు, సాబ్ చెఱువులు, పందిపర్తి చెఱువులు నిండినవి. ఇతర చెఱువులకు 2, 3 నెలల నీరువచ్చినది. చల్లాపల్లి చెఱువుకట్ట తెగిపోయినది. ఇంకనూ, వర్షము వచ్చు సూచనలున్నవి. కుప్పీ పంటలకు తగిన సమయమున వర్షం పడింది. (స్వ. వి.)

వెన్నానదికి వంతెన

అనంతపురం, జూన్ 11:— అనంతపురమునుండి కల్యాణదుర్గమునకు పోవు రోడ్డులో పెన్నానది అడ్డగించుచున్నది. వర్షకాలములో వరదలు ఆకస్మాత్తుగా వచ్చును. ఆప్పుడు ప్రయాణము ఇరువైపులకు కొన్నిరోజులు ఆగిపోవలసివచ్చును. ఈవిషయమై ప్రజలు, జిల్లాబోర్డు చాలముగా ఆందోళన జరిపిరి. ఇప్పటికి పెన్నానదిపై వంతెన కట్టుటకు ప్రభుత్వపు ఉత్తరువులు వచ్చినట్లు తెలిసినది. (స్వ. వి)

పూటకూలియింట్లో ఒక మరణము

గుంటూరు పోలీసువిచారణ

గుంటూరు, జూన్ 12:— పేకుదందాసాబు, తన స్వగ్రామమైన వేటపాలెం (బాపట్లతాలూకా) విడిచి 9వ తేది గుంటూరుకు విచ్చేసెను. అతడు బట్టల వ్యాపారి. ఇక్కడ బట్టలవ్యాపారము చేయవలెనని వచ్చినట్లు తెలియుచున్నది. అతడు వచ్చినప్పుడు ఒక వందరూపాయల నోట్లు, ఒక బంగారు పవురపు అడ్డికలు తెచ్చినట్లు తెలియుచున్నది.

9 వ తేదీ అతడు బ్రాడిపేటలో ఒక హోటలునందు బసచేసెను. 10 వ తేదీన తన వద్దనున్న డబ్బు, బంగారునగ కనబడనందున, గుంటూరు టవును పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేయుటకు వెళ్లెననితెలియుచున్నది. కానిపోలీసుస్టేషనులో ప్రాథమికముగా ఫిర్యాదు యిచ్చినట్లు నిదర్శనములు లేవు. 10 తే 11 గం హోటలులో భోజనముచేసెను. తర్వాత 2 గం కాలమైన తర్వాత చనిపోయెను.

నిన్న ప్రాతఃకాలము పోలీసువారు వచ్చి కేసు విచారణ మొదలిడిరి. శవము పరీక్షకై గవర్నమెంటు ఆస్పత్రికి పంపబడెను.

ఇంతవరకు డా॥ పరీక్షవల్ల యేమి తేలినదో తెలియదు.

నిన్న హోటలుయజమానుడు, అతనిభార్య తదితరులు పోలీసువారిచే విచారింపబడిరి. కేసుఇంకను పోలీసువారిచే విచారింపబడుచున్నది. (స్వ. వి.)

ద్రోణాచలానికి మిడిలుస్కూలు

కర్నూలు, జూన్ 12:— ద్రోణాచలములో నూతనముగ శ్రీకన్యకా పరమేశ్వరి మిడిల్‌స్కూలు స్థాపనకాగాను ద్రోణాచలము ఆర్యవైశ్య సంఘమువారు చందాల రూపకముగ రు 10000 లు పంపుకొనుటకు యిచ్చివున్నారు. స్కూలు స్థాపనము యీనెల మూడవవారములో జరుపను. శ్రీడైరెక్టరు ఆఫ్ పబ్లిక్ యిన్‌స్ట్రక్షన్సువారిచే ప్రారంభోత్సవము జరుపబడును. (స్వ. వి)

ఆంధ్రదేశంలో అగ్నిప్రమాదాలు

భట్టిప్రోలులో లక్షరూప్యములు నష్టం

నిడుబ్రోలు, జూన్ 12:— భట్టిప్రోలులో నిన్న సుమారు 450 యిండ్లు అగ్నిహోత్రునికి ఆహుతి అయినవి. 4 వేల ధాన్యం బస్తాలుగల పడ్లకొట్లు కాలిపోయినవి. యీ అగ్నిప్రమాదమువల్ల సుమారు ఒక లక్ష రూపాయలు నష్టము వుండునని అంచనా వేయబడినవి. యీ దహనమైన యిండ్లలో చేనేత పారిశ్రామికుల యిండ్లు గలవు. (స్వ వి.)

నిడుబ్రోలులో 50 వేలునష్టం

నిడుబ్రోలు, జూన్ 12:— నిడుబ్రోలులో యీరోజున సుమారు 250 యిండ్లు పూరివి దహనమైనవి. 25 వేల రూపాయల విలువగల సుమారు 25 ధాన్యం పురులు గూడా అగ్నిప్రమాదమునకు గురియైనవి. 5, 6 గడ్డివాములు దహనమైనవి. గాలి విపరీతముగా కొట్టుచున్నందున ప్రజలు పూరంతా ప్రమాదమునకు గురి అవునని సామానులు అన్ని బయట ప్రదేశమునకు చేర్చిరి. యీ అగ్నిప్రమాదమువల్ల సుమారు 50 వేల రూపాయలకు పైగా నష్టముండునని అంచనా వేసిరి. (స్వ. వి.)

మదరాసు ధరలు

వేరుసెనగ

చెన్నపురి, జూన్ 15.—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులలో)	
మెషిన్‌పప్పు ఆఫీసురకం	37-4-0 37-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి)	
వెల చెక్కురకం	85-0-0 85-8-0
ఎక్సెల్లర్	89-0-0 90-0-0
టెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి	12-11-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	115-0 0

చక్కెర

కాన్సర్ యస్. యఫ్. ఓ. ఆర్.

నెల్లికుప్పం	32 2-6

స్వదేశీ మిల్లునూలు

మద్రాసు, జూన్ 15:—

జపాను పట్టువలె కనబడునూలు (రెండు పౌనుల కట్ట రు. అ. పై	
64/2 నిప్పాన్ చలవరకం	16-14-0
64/2 కనుక చలవరకం	17-8-0
84/2 నిప్పాన్ చలవరకం	—
జపాను రయాన్ నూలు (సింగిల్) (10 పౌనుల కట్ట)	150 (ఏ)
పూజ 32-8-0 (150 నెం. 1)	జోతి 32-8-0
జపాను రెయాన్ నూలు (డెబుల్సు)	
మధురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	9-4-0
40 నెం. (5 పౌ॥కట్ట) బూడిదరంగు	7-0-0
60 నెం (5 పౌనులు) బూడిదరంగు	10-11-0
60 నెం (5 పౌనులు)	13-8-0
(కోయంబత్తూరు మిల్లునూలు)	
మదరాసు ధరలు	
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	9-4-0
40 నెం రంగనిలాస్ (10 పౌ)	13-18-6
40 నెం కామధేను (10 పౌ)	13-14-0
60 నెం పయనీరు (5 పౌ)	10-10-0
80. నెం. పయనీరు (5 పౌనులు)	13-12-0
100 నెం. పయనీరు ,,	17-12-0
,, ఇతరరకాలు ,,	16 8-0
28 నెం (10 పౌ)	11-6-0
30 నెం ,,	11-8-0
32 నెం ,,	12-2-0

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూన్ 15:—12-30 గం॥

పవరను 1-కి (టోకుధర)	37-4 0
పవరను 1 కి (చిల్లరధర)	37 6 0
మింటుబార్ గోల్డు రు॥ 1-కి (రెడి)	48 14 0
గోల్డుమూసా తులము 1-కి	48 9 0
సీమవెండి తులము 100-కి (రెడి)	83-8 0
వెండి ,, (నాయి)	81-4 0
వెండి తులం 1-కి	0-14 0

బొంబాయి పంటలు

బొంబాయి, జూన్ 13

అవిసెగింజలు	(సెప్టెం)	రూ 7-13 9
వేరుసెనగలు	(ఆగస్టు)	రూ 56 3 0

(అ. పె)

టోబ్రూకుకు 20 మైళ్లలో పోరాటం

అగ్రోమాకు దక్షిణంగా టాంకులయుద్ధం

గాలిదుమారము హెచ్చుగానున్నది

కెయిరో, జూన్ 15:— అగ్రోమాకు, సైట్సుబ్రిడ్జికి, ఎలామెంకు మధ్యనున్న త్రికోణప్రదేశములో ఎడారిలో యుద్ధము తీవ్రముగా జరుగుచున్నది. అటవారమంతయు యుద్ధము జరిగెను. పర్యవసాన మెట్లుండునో చెప్పజాలము.

గత 24 గంటలలోనుంటోబ్రూకుకు శత్రువులవల్ల అపాయము హెచ్చెనని చెప్పుటకు కిటికీరాత్రి అవకాశమేమియు కన్పించలేదు.

అగ్రోమాకు దక్షిణంగా యుద్ధం

అగ్రోమాకు దక్షిణంగా ఉభయపక్షముల సాయుధ మోటారుదళములు జూను 13 తేదీ సాయంకాలము తీవ్రంగా పోరాడెను. జర్మనుల మోటారు శకటములను పెక్కింటిని బ్రిటిషుసేనలు ధ్వంసముచేసెను. కొందరు జర్మనులు పైదీలుగా పట్టుకొనబడిరి.

ఎలామెంప్రాంతంలో ఉన్న బ్రిటిషుసేన యొకటి శత్రుసేనపై తీవ్రంగా ఫిరంగులను కాల్చుటవల్ల శత్రుసేన దక్షిణంగా వెనుకకు పోవలసినదయ్యెను.

ఇటాలియను స్థావరములపై దాడి

జూను 12 తేదీని టిఫెలుకు పడమరగా నున్న కొన్ని ఇటాలియను స్థావరములనుండి శత్రుసేనలు తరిమివేయబడెను.

జనరలు కోనిగ్ క్షేమంగా ఉన్నాడు

బీర్‌హాకీమును రక్షించుటకై పోరాడి జనరలు కోనిగ్ క్షేమంగా ఆరోగ్యంగా ఉన్నాడని తెలియుచున్నది.

టోబ్రూకుకు 20 మైళ్లలో పోరాటం

లండను, జూన్ 14:— టోబ్రూకుకు 20 మైళ్ళదూరములో ముఖ్యమైనయుద్ధము నిన్నసాయంకాలం జరిగెను. బహుశ నేడుకూడా జరుగుచున్నదని లండనులోని అధికారులు చెప్పుచున్నారు.

లిబియాయుద్ధంలో 12 వేలమంది బ్రిటిష్ సైనికులను యుద్ధఖైదీలనుగా పట్టుకొన్నామని జర్మనులు చేయుచున్న ప్రకటన కేవల అతిశయోక్తియై యున్నది.

ఫ్రెంచిసేనల ధైర్యప్రశంస

కెయిరో, జూను 14:— మధ్యప్రాచ్యములో పోరాడుచున్న స్వతంత్రపక్ష ఫ్రెంచిసేనలకు సేనాధిపతిగను శరవలు కార్పొరల్‌గారు రూటరు ప్రతినిధితో నేడిట్లు చెప్పిరి.

బీరుహాకీమువద్ద ఫ్రెంచిసేనలు చాలా ధైర్యసాహసములతో పోరాడెను. తగిన యుద్ధాయుధ సామగ్రులు ఉన్నయెడ ఫ్రెంచిసేనలు ఎంతధైర్యంగా పోరాడగలవో ఋజువు చేయగల్గెను. ఫ్రెంచిసేనల గురించిన దురభిప్రాయములు తొలగింపబడెను. ఎక్కువ విమానములు ఉంటే ఇంకను ఎక్కువగా పోరాడియుండగలవు. జనరలు కోనిగ్గారు అనటి ఫ్రెంచిసేనలను కడిపించిరి. వారిని నేను అభినందించుచున్నాను. బీరుహాకీమునుండి వెడలిపోవునప్పుడు ఫ్రెంచిసేనలకు కొంతనష్టము కలిగెను. కాని నష్టము కలుగక తప్పదు.

విదేశధరలు

లండను మారకము

లండను, జూన్ 13:—

తంతెమీద	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/
,,	4.08½	4.08½
,, మాడ్రిడ్	40.5	40.5
,, మాంట్రియల్	4 43/4.47	4.43 4.47
,, బరన్	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి (కా)	1/5-31/32	1/5 31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 13 —

	శుక్రవారము క్లోజింగు	శనివారము క్లోజింగు
జూలై	17.95/17.95	18 08/18.09
ఆక్టోబరు	18 23/18.25	18 36/ 8.40
డిసంబరు	18 36/18.36	18 50/18 51
జనవరి	18.44/18.44	18.57/18.57
మార్చి	18 56/18.56	18 69/18 69
మే	18 67/18 67	18.79/18.79
మధ్యరకము హోజరు	19.47	19.60
July (Highest)	18.16 at	11.56
,, (Lowest)	17.96 at	10.08

న్యూయార్కు మారకం

న్యూయార్కు, జూన్ 13

	వెనకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు	లండను మీద	4.03¾ 4 03¾

నోటీసు

అవసరపరిస్థితులవల్ల ప్యాసెంజర్ ట్రెయిన్ సర్వీసులు తగ్గింపబడిన కారణముచేత ప్రయాణీకులకు యిబ్బంది కలుగుట అనివార్యము. సాధ్యమైనంతవరకు ప్రయాణీకులు సుఖముగా ప్రయాణము చేయుటకుగాను 15-6-1942 నుండి దిగువ తెలిపిన ఇండియన్ రైల్వేస్ కాన్ఫరెన్సు అపోసియేషను కోచింగ్ టారిఫ్ నెం. 13 రూలు 119 కఠినముగా అమలునం దుంచబడును.

"ప్రయాణికుల స్వాధీనమున నుండు సామాను:— ప్రయాణికులు కూర్చొనుబల్లలక్రింద సులభముగా యిముడునంత సామానుమాత్రమే బండిలో తీసికొనిపోవుటకు అనుమతింపబడును."

ఈ నిబంధన నుల్లంఘించినచో అది కేవలము స్వార్థపరత్వమనియు తోడిప్రయాణీకులకు యిబ్బంది యనియు ప్రతివారు గ్రహింపగలరు.

బ్రేక్‌వ్యాన్‌లో వేయవలసిన సామానుల ప్యాకేజీల కన్నిటికి స్పష్టముగా లేబిల్సు అంటించి అడ్రసులు వ్రాసియుంచవలెను. బుకింగుకు సదరు ప్యాకేజీలను తీసికొనిపోవుటకు ముందుగా వాటి మీదయున్న లోగడ పాతలేబిల్సును తీసివేయవలెను.

మీరు ప్రయాణము చేయవలసివచ్చినచో విశేషమయిన బరువువెంబడి తీసికొనిపోక తేలికగా ప్రయాణము చేయుడు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ఎల్లపుడు రెడ్ స్టార్ బ్రాండు

ఎనెన్సులు కలర్లు వాడుడు.

యేరియేటెడ్ వాటర్సు, పర్చుతులకు, మిఠాయిలకు, రొట్టెలకు, పైబ్రాండు యెసెన్సులు, కలర్ పౌడర్లు వాడుడు. శ్రేష్ఠమైనవి. చౌక.

స్టాకులకు, సబ్ ఏజన్సీలకు ఈ క్రింది విలాసమునకు వ్రాయుడు:—సోల్ ఏజంట్లు

ఆర్. యస్. రాజన్, 43, బందర్ వీధి, మద్రాసు.

అగ్రోమారంగంలో ఇసుకదుమారము

అగ్రోమా రంగంలో ఇసుక దుమారముల మూలముగా ఉదయం యుద్ధం జరుగలేదు. అగ్రోమాకు దక్షిణముగా నిన్నటిదినము, టోబ్రూకు పర్వతసంక్షుల దిగువప్రాంతములలో టాంకులయుద్ధము తీవ్రముగా జరిగెను.

ట్రయి కాళ్ళజోళ్ళవద్ద సేలలో మాటుపెట్టబడిన మందుగనుల ప్రేలుటమూలంగా ఏర్పడిన కందకమునకు పడమరగానున్న శత్రుసేనలపై జూను 12 తేదిని మనసేనలు దండెత్తెను.

ఎల్డూడాకు తూర్పుగా చాలాదూరమున జర్మను కాల్బలము చేరియున్నది.

అగ్రోమావద్ద ఇసుకదుమారములు విపరీతంగా చెలరేగుచుండినప్పటికి జనరలు రామెలుగారు తమ జర్మను టాంకుదళమును ఒకదానిని వడమటి వైపునుండియు ఇంకొకటి ఆగ్నేయమునుండియు పంపించెను. బ్రిటిషుటాంకుదళములు జర్మను టాంకుదళములను తీవ్రముగా కొట్టుచున్నవి. టోబ్రూకుకు కొలదిమైళ్ళదూరంలో దక్షిణంగా యీయుద్ధము జరుగుచున్నది. జర్మనుసేనలు వెనుకకు తరుమబడుచున్నవి.

ఫిరంగుల కాల్పులధ్వనులు, సేనానులు జారీచేసే ఆర్డరులశబ్దములు దూరంగా విన్పించుచున్నవి. మనసైన్యమే ఫిరంగిగుండు వచ్చి పడినప్పటికి అగాలిదుమారంలో అది కన్పించుటలేదు. గతరాత్రి కూడా టాంకులయుద్ధము జరిగెను.

సైట్సుబ్రిడ్జి ఇంకను బ్రిటిషుకబళమందే యున్నది. 30 జర్మనువిమానాలు నిన్న సైట్సుబ్రిడ్జిమీదకు దాడిచెయ్యడానికి యుండినను ఎక్కువ నష్టములకులుగలేదు. సైట్సుబ్రిడ్జి రావలసిన సప్లయిలు పామ్రులు అవిచ్ఛిన్నముగానే వచ్చుచున్నవి. అవి నిరోధింపబడలేదు. ఎలామెంప్రాంతంలోమాత్రం బ్రిటిష్ సప్లయిమోటారు శకటశ్రేణులను జర్మను మోటారుదళములు అడ్డగించుచున్నవి. కాని, జర్మను శకటశ్రేణు లెక్కడ కన్పించినను వాటిని బ్రిటిష్ శకటశ్రేణులు నిరోధించుచునే యున్నవి.

అగ్రోమాకు సైట్సుబ్రిడ్జికి మధ్య జర్మనుసేన

అగ్రోమాకు సైట్సుబ్రిడ్జికి మధ్య జర్మను సేనలు చేరియున్నవి. ఇచట శత్రుసేనలుండుట ప్రమాదకరమే యగును.

బీర్‌హాకీములో జర్మనులచే పట్టుకోబడిన ఫ్రెంచిసైనికుల స్థితి

లండను, జూన్ 14:— లండనులో నున్న స్వతంత్ర ఫ్రెంచిపక్ష సేనానియగు గాలీసేనానియన్నూ, ఫ్రెంచిసేనలకు కమిటీయన్నూ యీక్రింది ప్రకటన గావించెను.

బీరుహాకీమువద్ద జర్మనులచే పట్టుకోబడిన ఫ్రెంచిసైనికులు జర్మనులవద్ద యుద్ధఖైదీలుగానున్నారు. వారు యుద్ధనీతి ధర్మములను సరిగా పాటించుచున్నారు. అట్టి యుద్ధఖైదీలను జర్మను అధికారులు హింసించెదమని బెదరించుచున్నట్లుగా తెలియుచున్నది. ఆరీతిగా జర్మనులు చేసినయెడల, ఫ్రెంచివారందరు పగబట్టించుటకు తగిన ప్రతీకారములను తప్పకచేయగలరు. బహుశ జర్మనులు పల్కినమాటలు కేవలము ప్రచారముకొరకై చెప్పబడియుండవచ్చును. ఫ్రెంచిసేనలచేతిక్రింద జర్మను ఖైదీలకు అట్టి క్రియలను మేముకూడా ప్రతీకారంగా చేయవలసివచ్చును.

శత్రువిమాన నష్టము

ఇసుకదుమారమువల్ల బ్రిటిషు విమానాలు నిన్న లిబియాలోని యుద్ధరంగములలో శత్రుస్థావరములపై విమానదాడి చేయలేకపోయెను. ఒక విమానపోరాటములో మాత్రము 4 శత్రువిమానములు పడగొట్టబడెను.

శుక్రవారంరాత్రి బెంగాజీమీద బ్రిటిషు విమానములు బాంబులువేసెను. చాలా మంటలు పైకిలేచెను.

—: విలాసమార్పు :—

పి. వి. రాజన్ & కంపెనీ,

మదరాసు నశ్యం & R. S. సుగంధ ముక్కుపొడి తయారు చేయువారు

నెం. 10 అరుణాచల రెడ్డివీధి, అరక్కోణం N. A. Dt.

ఈ విలాసమునకు జాబు వ్రాయుటకు కోరుతున్నాము.

పాత్రుడుగారి బాలసంజీవిని

లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.

డాక్టరు పిల్లాపావయ్యపాత్రుడు & బ్రదర్,

నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీటు, కుంభకోణము. | తిరునినావల్లి బ్రాంచి: 18, అండార్ వీధి, తెప్పకుళం.

ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

మద్రాసు బ్రాంచి:

ఇందుమూలముగా ఈ కంపెనీ పాలసీదారులకు, ఏజంట్లకు, మెడికల్ ఎగ్జామినర్లకు ప్రజలకు తెలియజేయునదేమనగా, 134, లాయడ్సురోడ్డు, మద్రాసునకు తాత్కాలికముగా మార్చబడిన మా ఆఫీసు

1942 జూన్ 15-వ తేదీ సోమవారం నాడు

మా స్వంతభవనము "ఓరియంటల్ బిల్డింగ్సు" ఆర్మీనియన్ వీధి, మద్రాసునకు మార్చబడుచున్నది.

ఇకముందు జాబులు, డబ్బు ఈ దిగువ అడ్రసునకు పంపుకొనవలెను.

బ్రాంచిసెక్రెటరీ,

ఓరియంటల్ లైఫ్ ఆఫీసు,

పో. బా. నెం. 8, ఆర్మీనియన్ స్ట్రీట్, జి. టి. మద్రాసు.

PSG

నైవేద్యము తక్కువవ్యయముతో

జరుగునట్లు వివిధ రకములగు భూములకు సరిపడు పలువిధములగు యినుప వ్యవసాయపు తదితరములగు వ్యవసాయపు పనిముట్లను తయారుచేయుదుము. పూర్తి వివరములుగల, మా వ్యవసాయపు పనిముట్ల కాటలాగునువారై వ్రాసుకొనుడు.

మా పామాడులస్టాకు దినువారివద్ద కలదు.

గాడ్ఫ్రేవుడ్‌రాఫ్ అండ్ కో, (మద్రాసు) లిమిటెడ్. విజయవాడ, విశాఖపట్టణము.



ఆంధ్రా మెడికల్ కాలేజీ

విశాఖపట్నంలోనే కాలేజి 2 వ తేది తెరువబడును

విశాఖపట్నం, జూన్ 12:—

ఇటీవల స్థానిక ఆంధ్రా మెడికల్ కాలేజి యిచటనుండి వేరొకచోటికి మార్చుటకు ప్రయత్నములు జరిగినవి కాని కాలేజీ అధికారవర్గమువారు కాలేజీని విశాఖపట్నములోనే మాత్రమే తెరువవలెనను తుదితీర్పయినదనిచెప్పినట్లు ఒక కమ్యూనికేషను నిన్నటి రోజున ప్రిన్సిపాలుగారికి చేరినందున కాలేజీని జూలై 2 వ తేదీని విశాఖపట్టణమునకే తెరతురని ప్రిన్సిపాలుగారు ప్రకటించుచున్నారు. (స్వ. వి.)

మదరాసు గవర్నరు

తిరుచినాపల్లి ప్రయాణం

ఊటకమండలం, జూన్ 14:—

మదరాసు గవర్నరుగారు జూను 18, 19 తేదీలలో తిరుచినాపల్లికి వెళ్లినున్నారు. వారక్కడ బహిరంగసభలలో ఉపన్యసించుట, సంప్రదింపులు సాగుట ఏ. ఆర్. పి మరియు సైనికబృందాలను తనిఖీచేయుట మున్నగు పనులు నిర్వహింతురు. బహిరంగ సభ జూను 18 వ తేదీసాయంత్రం జరుగును.

ధాన్యవంల కంట్రోలు ఆర్డరు

మదరాసు, జూన్ 14:—

తనుబడి ధాన్యముల కంట్రోలు ఆర్డరు మదరాసు ప్రభుత్వంవారు జూన్ 22 వ తేదీనుండి అమలు జరుగునుగాని, జూలై 15 నుండి కాదని హోర్టుసెంటు జార్జిగజటులో ప్రకటించబడెను. ఇది గోదుమలకు, గోదుమపిండి వగయిరాలకు, వరిధాన్యమునకు బియ్యమునకు వర్తించును.

"పల్నాటి పౌరుషము"

(నాటక) ఆశీర్వచనము; రామదాసు; కురంగి (కావ్య, ఒక్కగుటి 10 అ. పుస్తకములో! కావ్యకర్తృత్వమాధారముచే సామాన్యులనుగూడ మెప్పించువాడు కవి. (వంగాడుకుల రామచంద్రరావు, బ్రాడీపేట, గుంటూరు.)

ఆర్షరసాయనశాల,
ముత్యాల.
ఆయుర్వేదౌషధములకు నిలయం

SEX FREE BOOK!
"Standard Health" gives you sensational information on sex and other topics of vital interest to you.
GREENFIELDS LIMITED
SRINAGAR - KASHMIR.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
బెజవాడ (లేక) రాజమండ్రి
వారి యీక్రింది మందులు యీ క్రింది వ్యాధులకు అమోఘముగ పనిచేయును.

ఆరోగ్యసుధ: సమస్త సెగ సవాయివ్యాధులకు 60 మాత్రలు రు. 4-0-0
స్త్రీసుధ: స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు 60 మాత్రలు రు. 3-0-0
ఆనందసుధ: బలహీనత, సమస్త వ్యాధులకు జా॥ రు. 2-8-0
ప్రదరామృతము: స్త్రీల శ్వేతరక్త ప్రదరములకు 60 మా॥ రు. 4-0-0
ప్రమేహసుధ: సమస్త శుక్లనష్టములకు 60 మాత్రలు రు. 4-0-0
రత్నసుధ: చర్మవ్యాధులకు, రక్తవ్యాధులకు 60 మాత్రలు రు. 4-0-0
దివ్యసుధ: గర్భిణీ స్త్రీల సమస్త వ్యాధులకు 60 మాత్రలు రు. 4-0-0
సర్వసుధ: ముష్టిమైథునము, నరముల బలహీనతకు 60 మా॥ రు. 10-0-0
సర్వామృతము: పాండువు, మధుమేహము మొ॥ వానికి 60 మా॥ రు. 4-0-0
సుధానిధి: దగ్గు, ఆయాసము, క్షయలకు 60 మాత్రలు రు. 4-0-0

ఇంకను శాస్త్రీయమగు సమస్తాయుర్వేదౌషధములును, అత్యుపయోగకరము లగు వైద్యగ్రంథములును దొరకగలవు. కేటలాగు ఉచితము.

మనకామేశ్వరలేహ్యం
A WONDER. MADAN KAMESWAR LEHYAM. POWERFUL PERFECT.
మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రమును వారించి మిక్కిలివీర్యవృద్ధిని బలమును ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు. 1/4
వి. పి. రు 0-7-0 క్యాట్లాగు యుచితము.
పి. వి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

కష్టసమయంలో కలసి ఉండవలెను

(॥)

మద్రాసు ప్రజలకు స్ట్రాతీ గారి సలహా

మద్రాసులో సంయుక్తరాజ్యాల పతాక దినోత్సవం

మదరాసు, జూను 15:—

డి. ఎస్. స్ట్రాతీగారు, మదరాసు గవర్నరుగారి అడ్వైజరు, నిన్న సాయంకాలము బిట్రోరియా పబ్లికుహాలులో సంయుక్త రాజ్యాల పతాకోత్సవసభయందు అధ్యక్షతవహించి ఉపన్యసించుచు, విమానదాడి జరిగినచో ప్రజలెందుకు బయటకుపోయి బ్రతికీలలో దాగుకొనవలెనో, అట్టి సమయమునందు ప్రభుత్వంవారు ఏమిచేయదలచిరో బోధపరిచిరి. "మదరాసులో మామూలు పనులుండి విడువరానివారే మదరాసులో నుండవలెను. పనిలేనివారు ముఖ్యంగా స్త్రీలు, బిడ్డలు, ముసలివారు యింతకన్న ప్రమాదతక్కువున్న పూర్లకు పోయియుండవలెను మీయింట నొక ముసలమ్మయు డి అవిటి లేకున్న నీవుయిల్లు నడిపించుకోగల్గినచో, ఆమెను బుజ్జగించి పంపివేయవలెను.

"ఒకసారి విమానదాడి జరిగినచో ప్రజలకు భయంపోవును. లండనులోను, పాలస్తీనాలోని అనుభవమునుబట్టి నేను చెప్పుచున్నాను. బాంబులు ఎక్కడపడినా పడతాయి. వాటిని తప్పించుకోజాచుట భ్రమ. కట్టుదిట్టములుగల ఎ. ఆర్. పి. పర్వీసు మీవూరులోవుంది. మీరు గోతులలో పాతుకపోయియున్నచో తీయగలరు. గాయపడినచో చికిత్స చేయగలరు. మీకు బాంబుతగిలినచో మీ కుటుంబాలను ప్రభుత్వం పోషించును. కాలక్రమ దిశలో ఒకరికే బాంబుతగులును. అదుచే ఎట్టి ప్రమాదముండదు. విమానదాడి వచ్చినపుడు పనులు చేసుకుంటున్నవారు నిడచి పారిపోవడం పొరబాటు. ఎందుచేతనంటే బాంబులు ఎక్కడ పడినా పడవచ్చును. లండను నివాసులు ధైర్యంగా నున్నట్లే మదరాసుప్రజలు కూడ ధైర్యంగా నున్నచో వారిని చూచి విశాఖపట్నం, కాకినాడ, మధుర, నాగపట్నం మున్నగువూర్లవారు గూడ ధైర్యం కలిగియుండగలరు. భారతీయులందరు అట్టి ధైర్యకల్గియుండిన జపానువారికి దాడిచేయ భయమగును. అంతేకాక కష్టసమయమున కలియుంటే లండనులో యిపుడు గొప్ప వారు నీదవారు పడమటివారు తూర్పువారు ఏమయినట్లు హిందువులు, ముస్లిములు బ్రాహ్మణులు, బ్రాహ్మణేతరులు అందరు ఏకం కాగలరు. ఐకమత్యంతో నుండగలరు." అ స్ట్రాతీగారు తెలిపిరి.

సభ సేమనలు వార్ ఫ్రంటు యాజమాన్యమున జరిగినది. సామి వెంకటాచలం చెట్టిగారు కూడ సభకువచ్చిరి. కలక్టరు మూరిసు స్ట్రాతీగారిని అధ్యక్షునిగ నుండగోరిరి. స్ట్రాతీగారు తమ ఉపన్యాసములో యుద్ధంయొక్క ఆశయములనుగూర్చి తెలిపిరి. అమెరికను కౌంసులు జె. బి కెచాం గారు ఉపన్యసిస్తు, జాపాను జర్మనీలు స్వార్థపరత్వంతో కూడియున్నందున వంతులు పడదరని దొంగలవలె పోట్లాడు కొందురనియు, ఇండియా రష్యా చీనాలు కలసియుండి, ముఖ్యసముద్రమార్గములు వారిచేతిలో నుండగా జపాను జర్మనీలు తమ ఉద్దేశములను కలుపుకొన జాలవనియు, అందుచే గెలువలేనియు చెప్పిరి.

డి. సౌజాగారు, టి. ఎస్. నటరాజనుగారు ఉపన్యసించిన పిదప, జి. టి. బి. హార్వీగారు వందనము లర్పించుటతో సభముగిసెను.

చక్కెరధర

వర్తకులకు సివిలు డిఫెన్సు కమిషనరు హెచ్చరిక

మదరాసు, జూన్ 12:—

మదరాసులోని సివిలు డిఫెన్సు కమిషనరు మారిసుగారు నిన్నను చక్కెరవర్తకుల సభ నేర్పాటుచేసి, వర్తకులు చక్కెరను ఎక్కువధరకు విక్రయించుచున్నట్లు ఫిర్యాదులు వచ్చుచున్నవనియు, ఉత్తరహిందుస్థానమునుండి పరకు తెప్పించే ఏర్పాటులు చేయబడినవనియు, యికముందు కంట్రోలు నిర్ణయం ధరలప్రకారం వర్తకులు విక్రయించకున్నను, రసీదులు యివ్వకున్నను ఆసరకు ట్రిప్లికేను స్టోరుకి ఒప్పించి ప్రభుత్వంవారే విక్రయింతు రని హెచ్చరించిరి. వర్తకులు ప్రభుత్వంవారు నిర్ణయించిన ధరకు విక్రయింప నంగీకరించిరి.

నీలగిరిజిల్లాలో పదిరోజులనుండి చక్కెర కరువుగానుంది. కలక్టరుగారు ఎక్కువధరకు తెప్పించుటకు ఏర్పాటులు చేయుచున్నారు. దాచియుంచిరను అను మాటవలె అందరు వర్తకుల దుకాణములను యిప్పుడు పోలీసులు సోదాచేసిరి.

రూజ్‌వాల్టు వివరణ

(1 వ పేజి తరువాయి)

ములను ప్రాణములను స్వతంత్రమైన వాళికంటే టికై అర్పించుచున్నాము. స్వతంత్రప్రజలను, దేశములన్నిటినీ బానిసలుగా జేయగోరు నిరంకుశులపైన మాకు విజయము ప్రసాదింపుము. స్వాతంత్ర్యయోధులందరు మా సోదరులని భావించి విశ్వసించి వర్తింపగల శక్తిని నమ్మకమును మాకిమ్ము. కేవలం ఈదారుణ యుద్ధకాలంలోనేగాక తర్వాత దినాలలో గూడా మేము దరము అన్నదమ్ములవలె ఏకంగా, ఆశాపూరితులుగ నుండునట్లు అనుగ్రహింపుము అది ప్రపంచంలో అందరికి ఐకమత్యము చేకూర్చును. మాయాప్రపంచము బ్రహ్మాండంలో ఒక చిన్న నక్షత్రముమాత్రమే అయినా, కోరినట్లయితే దానిని యుద్ధశీఘ్రత్వము లేనిదిగ, ఆకలిభయబాధలు లేనిదిగ, ఆధ్యాత్మికమైన జాతిమత వర్గ అభిప్రాయభేదరహితమైనదిగ జేయగలము. వారికిడ్డలు మనుమలుకూడ మానవాత్మ అభివృద్ధి పొందినదని గర్వపడగల విధంగా, ఆ కార్యమును నేడు మేము ప్రారంభించుటకు బలయుద్ధైర్యము, దూరదృష్టి మాకు ప్రసాదింపుము. ఈ మహాలక్ష్యమునకై అల్పజీవితకాలములో ఎన్నో బాధలు అనుభవించు మానవుని ఆత్మయొక్క మాహాత్మ్యమును గ్రహింపగల జ్ఞానమును దృష్టిని మాకు ప్రసాదింపుము. ఈ విశ్వాసంతో ప్రాణాగోల్పోయిన మావారికి గౌరవమిమ్ము. అన్నిబంధితదేశముల విముక్తి భద్రతలకై కృషిచేయుచు జీవించియున్న మా వారికి గౌరవమిమ్ము. మాతో చేరకుండా ఒంటరిగా నున్న వారి పట్లను, ప్రో వాబాధితుల పట్లను మేము ఓర్పుగా నుండునట్లు అనుగ్రహింపుము. ప్రపంచంలో దురాక్రమణ లేకుండా జేయగలట్టిన్నీ, బలవంతులు బలహీనులను భక్షించవలెననే నీచసిద్ధాంతాన్ని నిర్మూలం చేయగలట్టిన్నీ శక్తి సామర్థ్య సాహసములను మాకిమ్ము. అన్నిటికంటే ఎక్కువగా, మాకు ఈనాటికేగాక, ఎల్లప్పుడును మాటలలో గాక చేతలలో భ్రాతృత్వమును అనుగ్రహింపుము మీముందా ఈ మట్టిలో పుట్టినవారమే యనే సామాన్యజ్ఞానము మాకిమ్ము. మా సోదరులను ఓడిసే మమ్ము ఓడించినట్లే. వారు ఆకలిగొంటే, మేము ఆకలిగొందుము. వారి స్వాతంత్ర్యమునందోచితే, మా స్వాతంత్ర్యము భద్రముకాదు. మానవుడు కడుపునిండా తిండిలేని, శాంతంగా జీవించకలగునట్లును, న్యాయం, ధర్మం, స్వేచ్ఛ, భద్రత ఆనుభవించునట్లును, తనతనదేశములోనే గాక ప్రపంచ మంతటా తనశక్తిసామర్థ్యాలను ఉత్తమంగా వినియోగించడానికి సమానావకాశము పొందునట్లును అనుగ్రహింపుము అట్లుండవలెనే విశ్వాసమును మాకు అనుగ్రహింపుము. ఆ విశ్వాసంతో మనము దరం కూడ మనం నిర్మించగల మంచి ప్రపంచానికి నడుతుముగాక. ఆమెన్."

ఈ ఉపన్యాసం ముందు యూనైటెడు దేశ దినపత్రికను శ్వేతభవనమున తెరువబడిన తంతుతో అధ్యక్షుడు ప్రారంభించెను. యూనైటెడు దేశములతో చేరుచున్నామని మెక్సికో, ఫిలిప్పయిన్సు లా ధరంగా ప్రకటించుటను చూచుటకు ఆహ్వానింపబడిన 27 యూనైటెడు దేశముల ప్రతినిధులలో బ్రిటిషురాయబారి హాలిఫాక్సు ప్రభువు, సోవియటు రాయబారి లిట్వినాపు లండిరి.

సర్ ఎరల్ పేజి ప్రసంగము

లండను, జూన్ 14:

ఆస్ట్రేలియా ప్రత్యేక రాయబారి సర్ ఎరల్ పేజి ఆదివారంనాడు రేడియోలో ఉపన్యసిస్తూ, యూనైటెడు దేశప్రజ లందరును దెబ్బకొట్టి విజయం పొందుదామనే దిట్టమైన పట్టుదలతో నున్నారని చెప్పెను. యుద్ధమును జర్మను, జపానీయ, ఇటాలియను ఫాక్టరీలలోనికి వ్యాపింప జేయవలెనని ప్రజలు కోరుతున్నారు. గత ఆరుమాసములలో చర్చిలు, రూజ్‌వాల్టు, స్టాలిన్, చాంగ్ కైషేక్‌గార్లు కలిసి పనిచేయుట కొప్పంగతి, అని అతడనెను.

రాల్ఫుక్లోజు ప్రసంగము

వాషింగ్టను, జూన్ 14:—

వాషింగ్టనులోని దక్షిణాఫ్రికా మంత్రి రాల్ఫుక్లోజ్ ఆదివారంనాడు దక్షిణాఫ్రికాకు రేడియోలో ఉపన్యసిస్తూ, "యూనైటెడు దేశముల ప్రథమలక్ష్యము విజయము. తర్వాత ముఖ్యసంగతి ఏమనగా మానవయత్నంలో సాధ్యమైతే, మళ్లీ యుద్ధం జరుగకుండునట్లు జాగ్రత తీసుకొనవలెను. అదేమనసంకల్పంగానుండవలెను" అని అతడు చెప్పెను. శత్రువు జయించిన దేశముల బాధలు మరపురానివి తుమింపలేనివి. న్యాయదేవత న్యాయాన్యాయ కక్షలనవేసి దుష్టులను శిక్షించి తీరును." అని అతడు చెప్పెను.

డచ్చి రాయబారి ప్రసంగము

ఆదివారంనాడు సెదర్లాండ్సుకు వాషింగ్టనులోని డచ్చిరాయబారి డా॥ అలెగ్జాండరు లేడను రేడియోలో ఉపన్యసించుచూ, యూనైటెడుస్టేట్సు, బ్రిటను, చైనా చేసుకొన్న కొత్త అరువు శరువులు ఒడంబడికలలో పాల్గొనవలెనని డచ్చి ప్రభుత్వము కోరబడినదని తెలిపెను.

ఈ ఒడంబడిక ప్రస్తుత యుద్ధావసరములకేగాక, యుద్ధానంతర ఆర్థిక ఒడంబడికకు ఆధారంగా ఉండగలట్లు చేసుకొనబడెను. ఇంతవరకు సాధ్యమగునని అనుకొన్న దానికంటె త్వరగానే శత్రువు, ముఖ్యంగా యూరపులో కూలిపోవచ్చునని అభిప్రాయం నానాటికి హెచ్చుచున్నది. యుద్ధకారకులైనవారు న్యాయంగా పొందదగిన తగిన శిక్షను తప్పించుకొనకుండా మనము చూడవలెను, అని అతడు చెప్పెను.

లండను ఉత్సవము

లండను, జూన్ 14:—

బ్రిటను అంతటా కోట్లకొలది పతాకములు వేసవిగాలిలో యెగురుచూ, బ్రిటను యొక్క ఆకుంఠితదీక్షకు చిహ్నంగా నుండినది. అన్నివర్గములవారు స్త్రీ పురుషులు యూనైటెడ్ దేశదినసోత్సవమున పాల్గొనిరి. అన్నిమిత్రదేశములప్రతినిధు లుండిరి. ప్రధానిచర్చిలుగారి సందేశము పేరేడులలో, చర్చి ప్రార్థనలలో, యితర ఉత్సవములలో శతి.పబడెను. హార్బరులోని నౌకలు పడవలు సంప్రదాయసిద్ధముగా పతాకాలను ఎగురవేసినవి. స్కాట్లండులో హృదయపూర్వకముగ కన్నులపండువుగ ఉత్సవం జరిగెను. ఎడింబరో, గ్లాస్గో, డండీ, అబర్డీనులలో అందరు ప్రదర్శనములను చూచుటకువచ్చిరి. లండనులో రాజాగారు బకింగాం రాజమందిరంపైనుండి, యూనైటెడు దేశదినపపు ఊరేగింపు వడుచుట చూచి, వారి సెల్యూట్ స్వీకరించిరి. జనం కిక్కిరిసియుండెను. చర్చిలుగారు వచ్చుచుండగా ప్రజలు హర్షధ్వనులు చేసిరి. ఊరేగింపులో భారతీయసైనికులు వారి తలపాగలు మెరయుచుండగా వచ్చిరి. రాజుగారితో కూడ రాజమందిర ద్వారముగద్ద వేదికమీద రాణిగారు, ఎలిజబెత్తు, మార్గరెటు రాకుమారీలు, రాజప్రోడకి, జార్జ్‌రాజు హాకన్, యుగోస్లావియారాజు పీటరు, నెదర్లాండ్సు రాకుమారు, చెర్చిల్డు, ఇతర మిత్రదేశ ప్రభుత్వాధిపతులు ఉండిరి. చర్చిలుగారు రాజుగారితో రాజమందిరమునుండి బయటకువచ్చి, విహాంటు, మెయిన్స్ మొదలగు రాయబారులతో వేదికపక్కన నిలిచెను. బ్రిటోరియా స్మారకచిహ్నమువుట్టును, రాజమందిరము ముందున్న జనం గుంపుగగూడి, రాజు రాణిగార్లురాగా హర్షధ్వనులు చేసిరి. ఊరేగింపు బకింఘాం రాజమందిరమునకు రాకముందు ప్లాట్‌మెంటువీధి, వైటుహాలు, చేరింగ్‌క్రాసు, మాలు అను గొప్పవీధుల ద్వారా నడచెను. రాజదంపతులు రాజమందిరమునకు మళ్లీ వెళ్లిపోవునప్పుడు గుంపు పోలీసు కలయమును తోసుకొని, రాతుపోలీసులను నెట్టివేసి, మాకిక్ మార్గమంతా ఒకటే జనమయంగా నుండెను.

లివర్పూలు, లెస్టరు, యార్కునగరముల లోకూడ ఉత్సవము గొప్పగా జరిగెను.

రష్యాలో

మాస్కో, జూన్ 14:—

రష్యాలో పల్లెలు, పట్టణములన్నీ ఇవాళ యూనైటెడు దేశదినపము సందర్భము మిత్రమండలి పతాకలతో అలంకరింపబడినవి, ఆ ఇవాళటి సోవియటుప్రకటనకు అనుబంధము తెలుపుచున్నది.

ఇజ్వెస్టియా పత్రిక ఇట్లు వ్రాసెను.

"పిన్నిక్కక్కలతో శత్రువు అమిత ఆగ్రహంతో మనపై దాడి జరుపుచున్నాడు అతనికి సర్వవాళవ శిక్ష విధింపబడినది. ఆ శిక్షను 1942 లో స్వాతంత్ర్యప్రియ దేశముల సమష్టి యత్నములచే అమలు జరుపబడును. ఆ దేశములు నేడు స్వాతంత్ర్య యుద్ధంలో తమ విజయ పతాకలను సగర్వముగా ఎగురవేయుచున్నవి."

జిబ్రాల్టరులో

జిబ్రాల్టర్, జూన్ 14:—

"జిబ్రాల్టర్ అంతటా అక్సిసుపై యుద్ధం చేయుచున్న అన్నిదేశముల పతాకలు ఇవాళ ఎగురవేయబడినవి. ఈవిధంగా యూనైటెడ్ దేశదినపము పాలింపబడెను. జిబ్రాల్టర్ దుర్గము కన్నుల పండువగా నుండెను.

ఆస్ట్రేలియాలో

సిడ్నీ, జూన్ 14:—

ఆస్ట్రేలియాలో యూనైటెడ్ దేశదినపము చాలావరకు ప్రత్యేక ప్రార్థనల రూపంగా జరుపబడెను. యుద్ధ కారణాలవల్ల మెల్బోర్నన్ మొదలగు చోట్ల ఏర్పాటుచేయబడిన ఊరేగింపు మానివేయబడెను.

యిగనర్సుల జీతాలు

మదరాసుప్రభుత్వంవారు ఆస్పత్రులలో యికముందు చేరు మగనర్సులజీతాలు జూలై 1 నుండి రూ 40 మాత్రము యిచ్చుటకు నిశ్చయించిరి. ఇపుడు రూ 60 యిస్తున్నారు.

* * *

మదరాసు సెంట్రలస్టేషనులో దిగు బర్మా శరణార్థుల చికిత్సకై ప్రతిరోజు ఒకవైద్యుని పంపవలెనని పర్జనజనరలుగారికి ప్రభుత్వంవారు ఉత్తరవుచేసిరి.

మిడ్వేద్వీప యుద్ధము

అమెరికావారు క్రొత్తరకపు బాంబర్లు నుపయోగించిరి

వాషింగ్టన్, జూన్ 14:—

మిడ్వేద్వీప యుద్ధములో అమెరికావారు 'గ్రూమెన్ ఎవెంజర్' అను క్రొత్తరకపు టార్పెడో బాంబరు నుపయోగించిరి. నిర్ణీతకాలమునకు చాలముందే ఈరకపు బాంబర్లు పెసిఫిక్ నౌకాదళములో వచ్చి చేరెను. ఈ రకపు టార్పెడో విమానములు యితర విమానములకంటె యెక్కువ దూరము పోగలవు. ఎక్కువవడిగా గూడ పోగలవు. గంటకి 270 మైళ్లు పోగలవు. 1400 మైళ్లు ప్రయాణము చేయగలవు. 20 వేల అడుగుల ఎత్తునుండి దాడులు చేయగల రని నౌకాశాఖాధికారులు చెప్పిరి.

రు 5000 ల క్లెయిము శీఘ్రపరిష్కారం
ప్రశంసాపత్రిక
మహారాజరాజశ్రీ హిందుస్థాన్ వ్యూమయల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
మేనేజరుగారి దివ్యసన్నిధానమునకు, నువిలీపట్టణము.
అయ్యా,
నా బావమరిది లేటు గోళ్లమూడి శివరామాయణగారు మీ కంపెనీలో అయిదువేలరూపాయలకు భీమాచేసి మొదటి అర్ధసంవత్సరంప్రీమియము చెల్లించిన కొద్దిమాసములకే టైఫాయిడ్ జ్వరమువల్ల అకాలమరణము నొందినారు.
పట్టాలో మైనరుకుమారుని నామినీగా ఏర్పాటుచేయడంవల్ల క్లెయిముపరిష్కారములో కంపెనీవారు కొంత ఆలస్యపెడతారేమో అని భయపడ్డాను. కాని అట్టిది యేమియులేకుండా క్లెయిముఫారములు పంపినవెంటనే రు 4,870—7—0 లకు గుంటూరు ఇండియన్ బ్యాంకుపై చెక్కు పంపినందులకు నా కృతజ్ఞత తెలియపరుస్తున్నాను.
చిత్తగించవలెను,
(సరియైన నకలు) (Sd.) V. N. ROW,
Dental Surgeon,
Railpet, Guntur.

గుడ్డలను శుభ్రపరచు
మీ సంశయమును
501 స్పెషల్
తొలగించును.



గుడ్డలు పగము శుభ్రమైనవని గాని, వస్త్రులు, చీరలు చెడిపోయినవని గాని చింతింపకుడు. వెంటనే 501 స్పెషల్‌కు మార్చుడు. మీకష్టములను నివారించుడు. దీనిలో గుడ్డలను శుభ్రపరచు గొప్ప గుణమున్నది. చాల మృదువైనందున దీనియొక్క ధారాళమైన నురుగు మీ నాజూకైన గుడ్డల సొన్నటికి చెరచదు ఈక్షణమే 501 స్పెషల్‌కు మార్చుడు. నేడే స్టాకెట్టుమ కొనుడు.

టామ్‌కో సేల్సు డిపార్టుమెంటు
మద్రాసు, అండు సికింద్రాబాదు.
ది తాతా ఆయిల్ మిల్స్ కం॥ లి॥ తాతాపురం, బొంబాయి.

501 స్పెషల్ గుడ్డలను నిజముగా తెల్లగా చేయుటయే కాక జాలకాలము ఉపయోగపడునట్లు చేయును. 501 స్పెషల్ నాజూకైన గుడ్డల సొన్నటికి చెరచదు. నేడు 501 స్పెషల్ ఉపయోగించుటకు కారణములు యింటిలో గుడ్డలు నుతుకుట కష్టనిపించదు.



వీటిలో పన్నుప్రాప్తి ఏమాత్రం లేదు.

యుద్ధం 'ఆస్ప్రో'
అత్యుత్తమ బాధానివారిణి
జ్వరనివారిణి



వెలలు 3 బిళ్ళలు 1 అణా
30 బిళ్ళలు 10 అణా

తడికి చెమ్మగిల్లని 'సీల్‌టైట్' పద్ధతిలో ప్రతిబిళ్ళ భద్రపరుపబడినది.
బిళ్ళలు ఏండ్లతరబడి పొడిగా, తాజాగా వుంటవి.

పసిబిడ్డకూడా 'ఆస్ప్రో'దు నిర్భయంగా సేవించవచ్చు.

పెద్దవారి మోతాదు:
2 బిళ్లలు మలేరియాను పోగొట్టును.
2 బిళ్లలు 5 నిమిషములలో తలనొప్పిని నివారించును.
2 బిళ్లలు 10 నిమిషములలో జ్వరాన్ని తగ్గించును.
2 బిళ్లలు పంటిబాధను పార్శ్వపునొప్పిని అపివేయును.
2 బిళ్లలు సరముల బాధలను వెంటనే నివారించును.
2 బిళ్లలు మీకు సుఖనిద్రను కలిగించును.
2 బిళ్లలు స్త్రీల బాధలను తొలగించును.
2 బిళ్లలు నీటిలోకలిపి పుక్కిలిస్తే గొంతు నొప్పులు మాయమగును.
2-3 బిళ్లలు పడిశమును, ఇన్ఫ్లూయెంజాను రూపుమాపును.
3-4 బిళ్లలు కీళ్లనొప్పులను, వాయువంబంధమైన నొప్పులను, నరముల దబ్బును నివారించును.
గొంతుసంబంధమైన రుగ్మతలకు 'ఆస్ప్రో'తో పుక్కిలించండి. 'ఆస్ప్రో' అంతటా అమ్మబడును.

బిడ్డల మోతాదు:
1 బిళ్ళ: 6 ఏండ్లు మైబడినవారికి
½ బిళ్ళ: 3-6 ఏండ్లలోపువారికి

డిస్ట్రిబ్యూటర్స్: జె. యల్. మారిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్.
పో. బా. 1370, మద్రాసు. (ఫోను 3126); బ్రాంచీలు.
B112-TG

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.